Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 248 | మంగళవారం | సెప్టెంబర్ 1, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Visakhapatnam | Vol.No : 01 | Issue No : 248 | Tuesday | 1 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakikinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## నేడు పులివెందులకు వైఎస్ జగన్

- సెప్టెంబర్ 1, 2 తేదీల్లో వైఎస్ జగన్ పులివెందుల పర్యటన
- ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రికి నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ (మంగళవారం) నుంచి పులివెందులలో పర్యటించ నున్నారు. సెప్టెంబర్ 2న ఇడుపులపాయలో జరిగే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళు లర్పించనున్నారు.

- మిగతా 2లో..

## భగీరథ ప్రయత్నంతో

# కరవు సీమకు కృష్ణమ్మ



## 30 ఏళ్ల కల సాకారం..వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం

- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి.. మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం



ప్రజాభూమి ప్రతినిధి,మార్కాపురం : మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె ఆక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి.

వివరాలు 2లో..



## అమెరికాతో ఉద్రిక్తతలు

### భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు

- ప్రధాని మోదీతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రత్యేక భేటీ
- ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన పలుకుబడిని ఉపయోగించాలని విజ్ఞప్తి
- శాంతి స్థాపనకు కృషిని ముమ్మరం చేయాలని నేతల నిర్ణయం
- కష్టకాలంలో అండగా నిలిచినందుకు భారత్‌కు ఇరాన్ ధన్యవాదాలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న ఇరాన్-అమెరికా వివాదం పరిష్కారానికి భారత్ చొరవ చూపాలని ఇరాన్ నాయకత్వం అభ్యర్థించింది. కిర్గిజ్‌స్థాన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తనకున్న దౌత్యపరమైన సంబంధాలను ఉపయోగించాలని ఆయన మోదీని కోరారు.ఈ సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్నందుకు భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

2 పేజీలో..



## భారత్ -బంగ్లా సరిహద్దుల్లో భారీగా బంగారం పట్టివేత

కోల్‌కతా : భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన బంగారాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమబెంగాల్-బంగ్లాదేశ్ సరిహద్దులోని బన్‌పూర్ గ్రామంలో ఓ మహిళ కొంతకాలంగా అనుమా నాస్పదంగా సంచరిస్తుండటాన్ని జవాన్లు గమనించారు. అనంతరం ఆమెపై నిఘా పెట్టి ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే మహిళ ఇంట్లో సోదాలు చేయగా.. 15.6 కిలోల బంగారం బయటపడింది. దాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

- మిగతా 2లో..

## పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి



### రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తును అందించేందుకు సహకరించాలి

- పారిశ్రామిక వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : “రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు.”

పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని పవన్ కళ్యాణ్ తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### వెలిగొండతో కరువు ప్రాంత రైతులకు

## కొత్త వెలుగు

- సాగు,తాగునీరు, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అధ్యాయం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వెలిగొండ ప్రాజెక్టుతో కరువు ప్రాంత రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల ఆశలు, ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తున్న ప్రాజెక్టు వెలిగొండ అని అన్నారు.

సాగునీరు, తాగునీరు, ఉపాధి, ప్రాంతీయ అభివృద్ధికి వెలిగొండ కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. వెలిగొండ ప్రారంభోత్సవం కేవలం ఒక ప్రాజెక్టు ప్రారంభం కాదు.. కరువు సీమ భవిష్యత్తును మార్చే చారిత్రక ఘట్టమని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల వెలిగొండ ప్రాజెక్టు కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాకారం చేశారని తెలిపారు. 1996లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన చేతుల మీదుగానే ఈ ప్రాజెక్టు జాతికి అంకితం కావడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేయడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొంటున్నారనేందుకు వెలిగొండ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే

2 పేజీలో..

## పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం



### కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఫైర్

- మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేసి చూపించామన్న సీఎం
- కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ
- ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి

హైదరాబాద్,ప్రజాభూమి ప్రతినిధి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట - మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు.

2 లో

## జగన్ రాకతో వెలిగొండకు గ్రహణం

### కూటమి వచ్చాకే పనులు పూర్తి : జలవనరుల మంత్రి నిమ్మల విమర్శలు



ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం : వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్వాకాలను మంత్రి నిమ్మల రామానాయుడు కడిగిపారేశారు. వెలిగొండ పేరుతో జగన్ చేసిన మోసాన్ని సభలో ఆసాంతం వివరించారు. 2019-2024 మధ్య కాలంలో వెలిగొండ పేరుతో చేసిన దుర్మార్గాలను ఎండగట్టారు. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ మిషన్ తీయడానికి కనీస ప్రయత్నం చేయకుండానే.. రూ.2 వేల కోట్లకు పైగా పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ

- మిగతా 2లో..

## ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

### మంత్రి నారా లోకేశ్



- విశాఖ జిల్లాలో నారా లోకేశ్ పృటన
- హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించిన మంత్రి
- హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ
- ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనం ప్రారంభం
- జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : “ఒక వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి నీడనిచ్చే మహావృక్షంగా మారింది. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ప్రాంగణమే ఒక చక్కటి ఉదాహరణ” అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇవాళ విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం గంభీరంలో ఆయన పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వివరాలు 2లో..

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు.

**30 ఏళ్ల క్రితం భూమిపూజ.. నేడు ప్రారంభం :** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం మాట్లాడుతూ.. "ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్న కేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం.. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం. ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం :** వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర." అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

**వెలిగొండకు 2019లో గ్రహణం.. 2024లో విముక్తి :** "2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలి. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఇవ్వలేదు. పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలి. గొడ్డలి పార్టీ హయాంలో సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కు పోవడంతో పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి ఇప్పుడు కృష్ణా జలాలను అందించింది. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి."అని సీఎం వ్యాఖ్యానించారు.

**మార్కాపురంలోనూ**
**2028 కృష్ణా పుష్కరాలు :** వెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్-2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నామని.. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

**సంప్రదాయ**
**పంచెకట్టుతో ఉల్లాసంగా..** తెలుగు సంప్రదాయ పంచె కట్టుతో వెలిగొండ సొరంగాల ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చారు. కృష్ణా జలాలు పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై చల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకూ, ప్రజలకూ ముఖ్యమంత్రి అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యుల్ని ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగాలు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పరిశ్రమల యాజమాన్యాలను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా విశాఖపట్నం వంటి నగరాలకు సమీపంలో ఉన్న పరిశ్రమలు ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేసి, పట్టణ ప్రజలు కాలుష్య ప్రభావానికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీ సిటీ, పరవాడ తదితర ప్రాంతాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలాలు (సెజ్లులు) కూడా 33 శాతం పచ్చదనాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# వెలిగొండతో కరువు ప్రాంత రైతులకు కొత్త వెలుగు

మహత్తర ప్రాజెక్టు ఇది అని తెలిపారు. కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో లక్షలాది మందికి తాగునీటి భరోసా కల్పించే ప్రాజెక్టు ఇదని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల రైతులకు వెలిగొండ వర ప్రదాయిని అని వివరించారు. కృష్ణా వరద జలాలను కరువు నేలకు మళ్లించడం ద్వారా రైతుల పొలాలకు జీవం పోస్తున్నామని అన్నారు. వెలిగొండతో చెరువులు నిండుతాయని.. భూగర్భ జలాలు పెరుగుతాయని.. వ్యవసాయానికి కొత్త ఊపు వస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. కరువు కారణంగా జరిగే వలసలకు శాశ్వత పరిష్కారం చూపే జీవనరేఖ వెలిగొండ ప్రాజెక్టు అని ఆయన చెప్పారు. నిర్వాసిత కుటుంబాల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. 48 రోజుల్లోనే నిర్వాసిత కుటుంబాలకు రూ.762 కోట్ల పరిహారం అందించడం సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కరవు నేలకు కృష్ణా జలాలు తెచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు నాయుడు అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విశాఖపట్నంలో తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం.. సీఎం చంద్రబాబు సంకల్పానికి నిదర్శనమని అన్నారు. 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ కల సాకారం అవుతోందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చారిత్రాత్మక ఘట్టం అని అభివర్ణించారు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఈ ప్రాజెక్ట్ పూర్తయిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో కరువు ప్రాంతాల్లో రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు జరుగుతోందని అన్నారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## హిమాలయమాల్లో వాటర్ బాంబ్స్ !

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు మరోసారి హిమాలయ ప్రాంతాల్లోని హిమానీనద సరస్సులపై ఆందోళనలను పెంచాయి. ముఖ్యంగా భారత్ ఎగువన హిమాలయాల్లో హిమానీ నదాల పరిస్థితిపై ఆందోళన కలుగుతోంది. మనదేశంలో అలాంటి ఉపద్రవమే జరిగితే పలు రాష్ట్రాలు కొట్టుకుపోక తప్పదు. హిమానీనదాల కరిగే పక్రియలో ఏర్పడే సరస్సుల్లో భారీ మొత్తంలో నీరు నిల్వ ఉంటుంది. వీటిని నియంత్రించే సహజ మంచు, రాళ్లు లేదా మట్టి అడ్డంకులు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది. భారీ వర్షాలు, హిమానీనదాల కరుగుదల, కొండచరి యలు విరిగిపడటం, భూకంపాలు వంటి కారణాలతో సరస్సు అడ్డంకులు తెగిపోతే దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా భారీగా నీరు, బురద, రాళ్లు, మట్టి కొట్టుకురావచ్చు. అందుకే ప్రమాదకర హిమానీనద సరస్సులను నిపుణులు కొన్నిసార్లు 'వాటర్ బాంబ్స్'గా అభివర్ణిస్తారు. నేపాల్‌లో జరిగిన వరదలు హిమాలయ ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎంత వేగంగా భారీ విపత్తులుగా మారగలవో మరోసారి చూపిస్తున్నాయి. ముఖ్యంగా హిమానీనద సరస్సుల సంఖ్య, వాటి నీటి నిల్వ సామర్థ్యం, వాతావరణ మార్పుల ప్రభావం, పర్వత ప్రాంతాల్లో పెరుగుతున్న నిర్మాణాలు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. హిమాలయాల్లోని హిమానీనద సరస్సుల ప్రమాదాన్ని నిర్లక్ష్యం చేస్తే, పర్వత ప్రాంతాలతో పాటు దిగువ మైదాన ప్రాంతాల్లోనూ భారీ వరదలు సంభవించే అవకాశం ఉంది. అందుకే ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ఉపగ్రహ పర్యవేక్షణ, ప్రమాద మ్యాపింగ్, శాస్త్రీయ ఇంజనీరింగ్ చర్యలు అత్యంత కీలకంగా మారుతున్నాయి. నేపాల్-టిబెట్ సరిహద్దులో హిమానీనదం విస్ఫోటనం కారణంగా భోటేకోశి, త్రిశూలి నదుల్లో భారీగా వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్య నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలు, టిబెట్‌లో నదీ మూల ప్రాంతానికి సమీపంలో కొత్తగా తాత్కాలిక సరస్సు ఏర్పడటంతో భోటేకోశి నదిలో నీటిమట్టం మళ్లీ పెరిగినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. నేపాల్‌లో జరిగిన ఈ ఘటనతో ఇప్పుడు భారత హిమాలయ ప్రాంతాల్లో ఉన్న హిమానీనద సరస్సుల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సీనియర్ సలహాదారు ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలోని 11 నదీ పరీవాహక ప్రాంతాల్లో సుమారు 28,000 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వాటిలో దాదాపు 7,500 సరస్సులు భారతదేశంలోనే ఉన్నట్లు అంచనా. ఒక్క గంగా నదీ పరీవాహక ప్రాంతంలోనే 4,700కు పైగా హిమానీనద సరస్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే వీటిలో కొన్ని సరస్సులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 195 నుంచి 200 సరస్సులను అధిక ప్రమాదం ఉన్న సరస్సులుగా గుర్తించినట్లు సమాచారం. నేపాల్‌లోని ఘటనలో సహజ పరిస్థితులతో పాటు మానవ కార్యకలాపాలు కూడా నష్టాన్ని పెంచినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. టిబెట్, నేపాల్‌లోని పర్వత ప్రాంతాల్లో పర్యావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం, నదుల సహజ ప్రవాహ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పడటం వంటి కారణాలు ప్రమాద తీవ్రతను పెంచే అవకాశం ఉంది. అదేవిధంగా, ఇజీస చిజీసనితినిణ ꠷ూబబిఃప (ఇచా) సకాలంలో పనిచేయకపోతే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు తగినంత సమయం లభించదు. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. భారత హిమాలయ ప్రాంతంలోని ప్రమాదకర హిమానీనద సరస్సులు పలు రాష్ట్రాల్రు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లోని సరస్సులు పొంగిపొర్లితే ప్రభావం కేవలం పర్వత ప్రాంతాలకే పరిమితం కాకపోవచ్చు. భారీ మొత్తంలో నీరు, మట్టి, రాళ్లు దిగువకు ప్రవహించి నదుల నీటిమట్టాన్ని ఒక్కసారిగా పెంచవచ్చు. ప్రత్యేకంగా నేపాల్ లేదా సిక్కిం ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తే కోసి, గండక్, తీస్తా వంటి నదుల ద్వారా నీరు దిగువ మైదాన ప్రాంతాలకు చేరే ప్రమాదం ఉంటుంది. దీంతో ఉత్తర బీహార్‌లోని సుపాల్, సహర్సా, మధుబని, చంపారన్ వంటి ప్రాంతాలు, అలాగే ఉత్తర బెంగాల్‌లోని జల్పైగురి, సిలిగురి, డార్జిలింగ్ టెరాయ్ ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. ప్రమాదకర సరస్సులను పర్యవేక్షించేందుకు అధికారులు పలు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ధిక ప్రమాదం ఉన్న సరస్సుల చుట్టూ ప్రమాద ప్రాంతాలను గుర్తించి, అక్కడ కొత్త నిర్మాణాలు, నివాసాలను నియంత్రించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరస్సుల్లోని నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు చెక్‌డ్యామ్‌లు, డ్రైనేజీ వ్యవస్థలు, నీటి మళ్లింపు నిర్మాణాలు వంటి చర్యలను పరిశీలిస్తున్నారు. అధిక ప్రమాదం ఉన్న సరస్సుల్లో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్లను ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయి. నీటి మట్టం, ఉష్ణోగ్రత, ఇతర మార్పులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఉపగ్రహ పర్యవేక్షణ ద్వారా సరస్సుల పరిమాణం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల్లో మార్పులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధిక ప్రమాదం ఉన్న హిమానీనద సరస్సుల వద్ద రాబోయే రెండేళ్లలో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇలాంటి వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, అవసరమైతే ఖాళీ చేయించడం సులభమవుతుంది.

# అమెరికాతో ఉద్రిక్తతలు

అమెరికా దౌత్య మార్గాన్ని విడనాడి యుద్ధ మార్గాన్ని ఎంచుకుందని, ఆ దేశంలోని కొన్ని శక్తులు ఈ వివాదం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. చర్చలు, పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న ఆయన, ఇతర దేశాలు యుద్ధం వైపు వెళ్లకుండా నిరోధించేందుకు భారత్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రధానమంత్రి మోదీ స్పందిస్తూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇరాన్‌తో భారత్ తన దృఢమైన సంబంధాలను కొనసాగించిందని గుర్తుచేశారు. పెజెష్కియాన్‌ను శాంతికాముకుడిగా అభివర్ణించిన మోదీ, శాంతి స్థాపనలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు యుద్ధం ద్వారా లబ్ధి పొందాలని చూస్తారన్న విషయాన్ని అంగీకరిస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తుదకు శాంతే విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధిలోని లారక్ ద్వీపంలో ఇరాన్ లాంచర్లపై అమెరికా దాడి చేయడం, దానికి ప్రతిచర్యగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రవాణా, సముద్రయాన రంగాల్లో భారత్‌తో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పష్టం చేసింది.

# నేడు పులివెందులకు వైఎస్ జగన్

**01.09.2026 షెడ్యూల్ ఇలా..** వైఎస్ జగన్ సెప్టెంబర్ 1న(మంగళవారం) మధ్యాహ్నం 12 గంటలకు పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బస చేస్తారు.

**02.09.2026 షెడ్యూల్..** సెప్టెంబర్ 2న ఉదయం పులివెందుల నివాసం నుంచి బయలుదేరి ఉదయం 7.45 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం వైఎస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణం అవుతారు.

# భారత్ -బంగ్లా సరిహద్దుల్లో భారీగా బంగారం పట్టివేత

ఈ పసిడి విలువ రూ.24కోట్లకు పైనే ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో బంగారం సరిహద్దుకు ఎలా చేరింది? దానిని ఎవరికి ఇవ్వడానికి మహిళ ప్రయత్నిస్తుందనే వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు చేపట్టారు. దీని వెనుక అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జగన్ రాకతో వెలిగొండకు గ్రహణం

మొదటి పేజీ తరువాయి

ఆనాడు జగన్ డ్రామాలాడారంటూ విరుచుకుపడ్డారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న చర్యలు.. నిర్వాసితుల విషయంలో చంద్రబాబు పెద్ద మనస్సుతో వ్యవహరించారంటూ గత రెండేళ్ల కాలంలో జరిగిన పరిణామాలను మంత్రి వివరించారు. నాడు జగన్ ఇంకా పూర్తిగా తవ్వని సొరంగంలో కార్పెట్ వేసుకుని నడిచి నకిలీ జాతికి అంకితం కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు. టన్నెళ్లల్లోకి కృష్ణా జలాలను పంపి నిజమైన జాతికి అంకితం కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేపట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019లో అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టిందని మంత్రి విమర్శించారు. 2024లో కూటమి రాకతో గ్రహణం వీడిందని తెలిపారు. మార్కాపురం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు. గొడ్డలి పార్టీ హయాంలో విలువైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణ కాలాన్ని గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారని ఆగ్రహించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల కంటే ఒక్క నెల ముందు ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తున్నట్లుగా జగన్ డ్రామాలు ఆడారని మండిపడ్డారు.

# ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనాన్ని, ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థకు సహకరిస్తున్న ముఖ్య దాతలతో బోర్డ్‌రూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

**సేవే పరమావధిగా సాగిన జీవితం :** ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దివంగత 'పద్మశ్రీ' డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావు గారు, వారి కుటుంబం సమాజ సేవ కోసం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆ భూమిలో నేడు కాలేజీ, హరేకృష్ణ మిషన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం, వృద్ధుల సంరక్షణ కేంద్రం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కొనియాడారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో, వృద్ధుల కోసం అత్యాధునిక కేర్ సెంటర్ నిర్మించడం గొప్ప విషయమని ప్రశంసించారు.

**విలువలతో కూడిన విద్యే లక్ష్యం :** "విద్యాశాఖ మంత్రిగా విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా, విలువలు, నైతికతతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత నాపై ఉంది. 'అమ్మకి చెప్పలేని పని ఏదీ చేయొద్దు' అనే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి మాట ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం కావాలి. అందుకే ఆయనకు కేబినెట్ హోదాతో సలహాదారు బాధ్యతలు అప్పగించాం. ఆయన సూచనలతో ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన పుస్తకాలను అందిస్తాం" అని లోకేశ్ వివరించారు. వృద్ధులు గౌరవంగా జీవించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి రూ.4,000 పెన్షన్ అందిస్తున్నారని గుర్తు చేశారు.

**విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం :** విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "రాష్ట్ర విభజన తర్వాత విశాఖ అభివృద్ధి మనందరి బాధ్యత. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను దేశంలోనే తొలి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మారుస్తాం. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో విశాఖను దేశంలోనే నంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేసిన తరహాలోనే విశాఖ అభివృద్ధిలోనూ కొత్త బెంచ్‌మార్క్ సృష్టిస్తామని అన్నారు.

**అపోహలు వద్దు.. పర్యావరణ పరిరక్షణే ముఖ్యం :** అభివృద్ధి విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని లోకేశ్ అన్నారు. "ప్రజల ప్రయోజనాలకు, ప్రకృతికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమం చేపట్టదు. డేటా సెంటర్ల విషయంలో కొన్ని అపోహలున్నాయి. నేను వ్యక్తిగతంగా ఇంటెల్ డేటా సెంటర్‌ను పరిశీలించాను. విశాఖలో ఏర్పాటు చేసే డేటా సెంటర్లలో నీటి వినియోగాన్ని తగ్గించే ఎయిర్ కూలింగ్ వంటి ఆధునిక సాంకేతికతలకు ప్రాధాన్యం ఇస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విషయాల్లో పర్ఫెక్ట్ అని చెప్పడం లేదని, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన చోట సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, ఫౌండేషన్ ఛైర్మన్ రొక్కమ్ శశి ప్రభ, హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు నిస్కించన భక్త దాస తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

మొదటి పేజీ తరువాయి

వర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, స్థానిక ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, 10 ఎకరాల స్థలంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. బతుకమ్మ కుంట కబ్జాకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరి హస్తముందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు. తాము బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కనీసం ఏడో తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దయనీయ స్థితి నెలకొని ఉండేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి కేవలం రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే, కేసీఆర్ ఒక్కరే తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వం చెరువులను కబ్జా చేసి విల్లాలు, ఫామ్‌హౌస్‌లు నిర్మించడం లేదని, కేవలం ఆక్రమణలను తొలగించి జలవనరులను కాపాడుతోందని స్పష్టం చేశారు. గతంలో తనను విమర్శించిన ఉద్యోగులే ఇప్పుడు తమ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రస్తుతం ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన ఉద్యోగులను కోరారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, సెప్టెంబర్ 01, 2026


# అర్జీల పరిష్కారంలో జిల్లాను ముందంజలో నిలపాలి :కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**గడువులోగా పరిష్కారంతో పాటు నాణ్యతకూ పెద్దపీట వేయాలి**
**అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదు**
**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 161 అర్జీలు**

విజయవాడ (ప్రజాభూమి ప్రతినిధి):
ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, నాణ్యమైన పరిష్కారం అందించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ద్వారా గ్రీవెన్స్ పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 46, పోలీసు శాఖకు 23, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 23, పంచాయతీరాజ్ శాఖకు 10 అర్జీలు సహా మొత్తం 161 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, అర్జీదారుని సమస్య వాస్తవంగా పరిష్కరించబడిందా, అర్జీదారు ఆ పరిష్కారంతో సంతృప్తి చెందారా అనేదే అర్జీ పరిష్కారానికి అసలు గీటురాయి అని స్పష్టం చేశారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లు అర్జీలను కేవలం కార్యాలయ స్థాయిలో పరిశీలించకుండా స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలించాలని సూచించారు.అర్జీదారులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, నిబంధనల మేరకు న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రత్యేకించి జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటి పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.పరిష్కారం అనంతరం కూడా అర్జీదారుడి సంతృప్తి స్థాయిని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.



ప్రజల సంతృప్తి, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పరిష్కార నాణ్యతను ప్రధాన ప్రమాణాలుగా తీసుకుని అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు.స్వచ్ఛాంధ్రలో జిల్లా మెరవాలిస్వచ్ఛాంధ్ర–2026 అవార్డుల విషయంలో జిల్లాకు అత్యధిక అవార్డులు సాధించేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ప్రతి శాఖ, స్థానిక సంస్థ తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వాటి ఫలితాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో జిల్లాను ముందంజలో నిలపాలి

**- గడువులోగా పరిష్కారంతో పాటు నాణ్యతకూ పెద్దపీట వేయాలి**
**- అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదు**
**- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 161 అర్జీలు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, నాణ్యమైన పరిష్కారం అందించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ద్వారా గ్రీవెన్స్ పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీన రసింహం తదితరులతో కలిసి సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ 46, పోలీస్ 23, పురపాలక పట్టణ అభివృద్ధి 23, పంచాయతీ రాజ్ 10 అర్జీలతో సహా మొత్తం 161 అర్జీలు అందాయి. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అర్జీదారుని సమస్య వాస్తవంగా పరిష్కరించబడిందా, ఆయన సంతృప్తి చెందారా అనేదే అర్జీ పరిష్కారానికి అసలు గీటు రాయి అని స్పష్టం చేశారు. ఆర్డీవోలు, తహ సీల్దార్లు, సర్వేయర్లు అర్జీలను కేవలం కార్యాలయ స్థాయిలో పరిశీలించకుండా స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలించాలని, అర్జీదారులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, నిబంధనల మేరకు న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రత్యేకించి జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటి పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కారం అనంతరం కూడా అర్జీదారుడి సంతృప్తి స్థాయిని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ప్రజల సంతృప్తి, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పరిష్కార నాణ్యతను ప్రధాన ప్రమాణాలుగా తీసుకుని అర్జీలను పరిష్కరించి, గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛాంధ్రలో జిల్లా మెరవాలి: స్వచ్ఛాంధ్ర-2026 అవార్డుల విషయంలో జిల్లాకు ఎక్కువ అవార్డులు సాధించేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ప్రతి శాఖ, స్థానిక సంస్థ తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వాటి ఫలితాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విక్కుర్తి..



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనం గా ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి అవనిగడ్డ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ప్రారంభంతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల కల సాకారమైందని కొనియాడారు. నల్లమల కొండల్లోని రెండు సొరంగాల నుంచి గంటవాని పల్లె ఆక్వి డెక్టు ద్వారా నల్లమల సాగర్‌కు పరుగు లెత్తుతున్న కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి పాల్గొన్నడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.
తొలిదశ ప్రాజెక్టు అందు బాటులోకి రావడంతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ మాగుంటతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ పనులను పరిశీలన

**చెన్నై ప్లానర్స్‌తో క్యూ కాంప్లెక్స్ అనుసంధానంపై ఉన్నత స్థాయి చర్చలు**
**మహా మండపం, నూతన అన్నదాన భవనాల పరిశీలన**
**రానున్న దసరా ఉత్సవాల నాటికి**
**పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు , దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ సోమవారం ఉద యం క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించారు.ముందుగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న దేవా దాయ శాఖ కమిషనర్ కె. రామ చంద్ర మోహన్ కి ఆల య కార్యనిర్వహణాధికారి (EO) వి.కె. శీనా నాయక్, ఆలయ ప్రధానార్చకులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కమిషనర్ కి ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేసి, శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను బహూకరించారు.ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ & అనుసంధానంపై సమగ్ర పరిశీలన:ప్లానర్స్‌తో చర్చలు: ఇంద్రకీలాద్రిపై నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక 'ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్' పనులను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్‌ను ప్రధాన ఆలయ మార్గంతో అనుసంధానించే (Connectivity) సాంకేతిక అంశాలపై చెన్నై నుండి విచ్చేసిన నిపుణులైన ప్లానర్స్ (Planners) బృందంతో సుదీర్ఘంగా చర్చించారు.మహా మండపం క్యూ లైన్లలో నడక: మహా మండపం వద్ద క్యూ లైన్ల నిర్మాణ తీరును స్వయంగా పరిశీలించేందుకు అధికారులు క్యూ లైన్లలో నడిచి, భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.నూతన అన్నదాన భవనాల పరిశీలన: ఇటీవల ప్రారంభమైన నూతన 'కనకదుర్గ అన్నప్రసాద సదనం'తో పాటు మహా మండపంలోని వివిధ విభాగాలను పరిశీలించి సేవల నిర్వహణపై ఆరా తీశారు.రానున్న ఉత్సవాల దృష్ట్యా పనులు వేగవంతం చేయాలి: రాబోయే ప్రతిష్టాత్మక 'శ్రీదేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాల' నాటికి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులోకి తేవాలని, ఇందుకోసం నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ గార్లు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (EO) వి.కె. శీనా నాయక్, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ (CE) శేఖర్, చెన్నై ప్లానర్స్ బృందం, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (EE) ఎల్. రమాదేవి, డీఈఈలు, ఏఈవోలు మరియు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





# స్వర్ణ కానుక సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ (ఇంద్రకీలాద్రి):
ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి ఓ భక్తుడు బంగారు హారమును కానుకను సమర్పించారు. విజయవాడ ఎస్.ఎన్. పురానికి చెందిన ప్రముఖ దాత ఉపద్రష్ట శ్రీనివాస్ సోమవారం అమ్మవారి సేవలో భాగంగా ఒక బంగారు నెక్లెస్‌ను భక్తిశ్రద్ధలతో కానుకగా అందజేశారు.ఈ రోజు ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దాత తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ చైర్మన్ రాధాకృష్ణ గాంధీ గారికి మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ అధికారులకు ఈ బంగారు ఆభరణాన్ని అధికారికంగా అంద చేశారు. ఆకర్షణీయమైన డిజైన్‌తో కూడిన బంగారు నెక్లెస్ (Gold Necklace)ఆభరణం బరువు: 20.020 గ్రాములుఅంచనా విలువ: సుమారు రూ. 1,20,000/- (అక్షరాలా ఒక లక్షా ఇరవై వేల రూపాయలు)ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను బహూకరించారు.




# కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన కమిటీలకు నియామక పత్రాల అందజేత

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
ఏపీసీసీ అనుబంధ సంస్థ అయిన కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.వి.ఎస్. కమలాకర్ రావు రాష్ట్ర పర్యటనలో భాగంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 'పట్టాభి భవన్'ను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా ఉదయం మచిలీపట్నం పట్టణంలోని పలు ప్రాంతాలను కమలాకర్ రావు పరిశీలించారు. ముఖ్యంగా మచిలీపట్నం మున్సిపల్ పార్క్, క్రీడా మైదానాలను సందర్శించి,



అక్కడ ఉన్న సమస్యలను గుర్తించారు. వీటి పరిష్కారం నిమిత్తం సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమలాకర్ రావు, నూతనంగా ఎంపికైన జిల్లా కమిటీ సభ్యులకు అలాగే మండల పార్టీ నాయకులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ సొంటి నాగరాజు, కొడమంచిలి చంద్రశేఖర్, చిలికోటి ప్రసాద్, నల్లబోలు కుమారి, సానం పవన్ దీర్, అత్తర్ అమ్మాజీ, ప్రసాద్ చౌదరి, వెంకటేశ్వరరావు (కోడూరు), అందే లెనిన్, ఉల్లంకి లోకేష్ కుమార్ (అవనిగడ్డ)తో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు, మండల కమిటీ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి రెండేళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమంపై ఇంటింటి ప్రచారం

**గోకవరం–శిరివెళ్లపాలెం పంచాయతీలో పర్యటించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



**బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం బందరు మండలంలో ఉత్సాహంగా సాగింది. బందరు మండలం గోకవరం–శిరివెళ్లపాలెం పంచాయతీ పరిధిలోని బూత్ నంబర్లు 12, 15 లలో కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, గ్రామీణ ప్రాంతాల్లో కల్పించిన మౌలిక వసతులు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని స్థానిక నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఆపదలో అండగా ప్రభుత్వం:పర్యటనలో భాగంగా శిరివెళ్లపాలెంకు చెందిన శిరివెళ్ల కోటేశ్వరరావుకు మంజూరైన రూ.18,520 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (CM Relief Fund) చెక్కును గోపు సత్యనారాయణ అందజేశారు. కష్టకాలంలో పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి లంకె శేషగిరిరావు, యూనిట్ ఇన్‌చార్జి మెండు భానుమూర్తి, నాయకులు గుండుబోయిన సుబ్బారెడ్డి, గుండుబోయిన వెంకటేశ్వరరెడ్డి, కొమట్ల రమణారెడ్డి, తుమ్మ అంజనేయులు, పరసా రమేష్, శిరివెళ్ల సాంబశివరావు, శిరివెళ్ల వెంకటేశ్వరరావు, లంకె హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు

**మచిలీపట్నంలో మదర్ ఫీడింగ్ రూముల ఏర్పాటు, ప్రజారోగ్య ప్రమాణాలపై సమీక్ష**




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో మెరుగైన ప్రజారోగ్య సదుపాయాలు కల్పించడం, తల్లులు–శిశువులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం సోమవారం నగరంలోని పలు ముఖ్య ప్రజా రద్దీ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మదర్ ఫీడింగ్ రూముల పరిశీలన & సూచనలు:మెయిన్ బస్టాండ్ ఆవరణలోని ఫీడింగ్ రూమును పరిశీలించి, అక్కడ లభిస్తున్న సదుపాయాలు మరియు నిర్వహణ తీరుపై సమాచారం సేకరించారు.రైల్వే స్టేషన్, పీవీ ఆర్ మల్టీప్లెక్స్ మాల్, డి-మార్ట్ పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను తనిఖీ చేశారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్ల వంటి రద్దీ ప్రాంతాలలో తల్లులకు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన మదర్ ఫీడింగ్ రూములను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చారు.ఆహార భద్రత & పారిశుధ్య తనిఖీలు:మెయిన్ బస్టాండ్ క్యాంటీన్, పీవీఆర్ మల్టీప్లెక్స్ ఫుడ్ స్టాల్స్‌లో పారిశుధ్య ప్రమాణాలు, ఆహార పదార్థాల నిల్వకు వాడే ఫ్రీజర్లను తనిఖీ చేశారు.ఫుడ్ లైసెన్సులు, సంబంధిత ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి ఆహార వ్యాపార సంస్థ తప్పనిసరిగా నాణ్యత, పరిశుభ్రత ప్రమా ణాలు పాటిస్తూ చెల్లుబాటు అయ్యే లైసెన్సులు కలిగి ఉండాలని హెచ్చరించారు.నగరంలో ప్రజా రోగ్యం, పారిశుధ్యం, తల్లీ-శిశు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా రద్దీ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం, నగరపాలక సంస్థ కమీషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు తెలిపారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 1 సెప్టెంబరు 2026

# ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించడమే మా లక్ష్యం


## జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ప్రజల సమస్యలను వేగంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఏలూరు జిల్లా ఎస్పీ అన్నారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ, అదనపు ఎస్పీ అడ్మిన్ వై. ప్రసాద్ రావుతో కలిసి జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను నేరుగా కలుసుకుని వారి అర్జీలను స్వీకరించారు. అధికారులు ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 48 ఫిర్యాదులు అందాయి. వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆర్థిక మోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం నిష్పక్షపాత విచారణ చేపట్టి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విచారణ నివేదికలను నిర్ణీత గడువులో సమర్పించాలని సూచించారు.

**ప్రజల సౌకర్యార్థం ఎస్పీ సూచనలు**

దూర ప్రాంతాల నుంచి ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, తమ సమీపంలోని సబ్-డివిజన్ లేదా సర్కిల్ కార్యాలయాల్లోనే ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, మాట్లాడుతూ, జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకుంటాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం మా బాధ్యత అని స్పష్టం చేశారు.



# ప్రభుత్వ ఆశయాలకు తూట్లు

- చెత్త మంటల్లో తగలబడుతుంటే సంపద ఎలా సిద్ధిస్తుంది.
- డంపింగ్ యార్డ్ పక్కనే తగల పెడుతున్న వైనం.

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానివాసాల దగ్గర నుంచి సేకరించిన వివిధ రకాల చెత్తను డంపింగ్ యార్డ్ తరలించి తద్వారా ఆదాయాన్ని పొందాలని ఆశయం నేడు నిరాశగానే మిగులుతుంది. గ్రామాల్లో ఇళ్ల నుంచి సేకరించి చెప్తా డంపింగ్ యార్డ్ దగ్గరికి వచ్చే సరికి అది కాస్త కాళీ మంటల్లో బూడిదవుతున్న వైనం. ఇటువంటి సందర్భాలను పట్టించుకున్న అధికారులు మండలంలో జరిగిన చెప్పవచ్చు. ప్రభుత్వ అధికారులు పలు సందర్భాల్లో చెత్తను సేకరించి తద్వారా వచ్చే ఆదాయంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని సంకల్పం నీరు కారుతోంది. ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ నేడు నిరుపయోగంగా ఉంది. జిల్లా స్థాయి నుంచి అధికారులు డంపింగ్ యార్డ్ పరిశీలించి గ్రామాల్లో ఉన్న అధికారులకు చెత్తను ఎలా సేకరించాలి, వాటిని ఆదాయ వనరులుగా ఎలా ఉపయోగించుకోవాలి అనేదానిపై పలు సందర్భాల్లో తెలియజేసినప్పటికీ గ్రామాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు శూన్యం. చెత్తను సేకరించడానికి ప్రభుత్వం గతంలో బ్యాటరీతో నడిచే వాహనాలు, రిక్షాలు మొదలైన ఎన్ని సమకూర్చిన సేకరించిన చెత్తను సరైన పద్ధతిలో ఆదాయం సమకూర్చే విధంగా ఉపయోగించుకోవడంలో చిత్తశుద్ధి కరువైంది. ప్రభుత్వం మండలంలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో నిర్మించిన డంపింగ్ యార్డులు మందు బాబులకు అవసరాలు తీర్చే ఆవాసాలుగా ఉన్నాయేగాని, ఆదాయం




సమకూర్చే కేంద్రాలుగా ఎక్కడా కాని రావడం లేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ పక్కనే పోసి నిప్పు పెట్టడానికి ఇంత మంది సిబ్బంది అవసరమా అన్నదే ప్రశ్నగా మారింది. పోగుచేసిన చెత్తను నిప్పు పెట్టడానికి ప్రభుత్వం నెలవారి ఎంత ఖర్చు పెడుతుందో అధికారులకి తెలియాలి. ఇలా నిప్పు పెట్టడానికి పిల్ల నుంచి చెత్తను పోగు చేయడం అవసరమా అన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాలి. మండుతున్న మంటల ద్వారా వస్తున్న పొగ వల్ల రహదారి గట్ట ప్రయాణం చేసే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆశయాలను ప్రభుత్వ అధికారులే అమలు పరచడం లేదంటే అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఎంత బాధ్యతగా విధులు నిర్వహిస్తునరో నేడు ఇక్కడ కానవస్తుంది. ఇటువంటి సందర్భాలు జరిగినప్పుడు ఉన్నతాధికారులు తక్షణం స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆశయాలు ముందుకు సాగే అవకాశం ఉంటుందని పలువురు కోరుకుంటున్నారు.

# ఏలూరు జిల్లాలో రోడ్డు భద్రతపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా కమిటీ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు కీలక అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం సురక్షితంగా ఇళ్లకు చేరుకుందాం" అనే నినాదంతో, రోడ్డు ప్రమాదాల కారణంగా జిల్లాలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదనే ప్రధాన ఉద్దేశంతో ఈ సమావేశం జరిగింది. ఏలూరు హై వే పై 25 బ్లాక్ స్పాట్స్ గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తగిన చర్యలు తీసుకోవాలని, నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది సమన్వయంతో ఆ ప్రాంతాలను ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలని ఎస్పీ ఆదేశించారు. గుర్తించిన 25 బ్లాక్ స్పాట్స్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హైవేలపై రోడ్డు మరమ్మతులు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేనియెడల సంబంధిత వ్యవస్థలపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు రోడ్డు రవాణా అధికారులు ఆ



ప్రాంతాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని సూచించారు.

రోడ్డుపై ఎటువంటి వాహనాలు ఆగకుండా నిరంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, పోలీస్ శాఖ నుండే ఇది మొదలుకావాలని ఎస్పీ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు మరియు కళాశాలల్లో 'నో హెల్మెట్ - నో ఎంట్రీ' విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. బస్సులు, లారీల ఫిట్‌నెస్‌ను కఠినంగా పరిశీలించి, ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మితిమీరిన వేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లపై పటిష్టమైన నిఘా ఉంచాలని సూచించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని డీఈఓను ఆదేశించారు. ప్రజా రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, రోడ్డు నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఇతర శాఖల అధికారులతో పాటు అధికారులు డి టి ఆర్ బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

సెప్టెంబర్ 2న పాయకరావుపేటలోని తాండవ చక్కెర కర్మాగారం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలకు జలహారతి ఇవ్వనున్న నేపథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి పిలుపునిచ్చారు.



సోమవారం పాయకరావుపేట చేరుకున్న బడేటి చంటి, మంత్రి అనితతో కలిసి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం పార్టీ క్యాడర్‌తో సమావేశమై మాట్లాడారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలివచ్చి తాండవ, వరహా, శారద నదుల సంగమానికి దోహదపడనున్నాయని, ఈ కార్యక్రమం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లారీ బోల్తా.. త్రుటిలో తెప్పిన ప్రమాదం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు


పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం గగ్గిపర్రు గ్రామం బండి వంతెన వద్ద సోమవారం నాడు లారీ బోల్తా పడింది. వంతెన వద్ద మంచినీటి ట్యాంకులతో కూడిన లారీని మలుపు తిప్పుతుండగా ఇరుకుగా ఉండటంతో లారీ బోల్తా పడిపోయింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం తప్పించుకున్నాడు. కాగా ఈ వంతెన పూర్వకాలంలో నిర్మించిన చిన్న వంతెన కావడంతో ఇలా బోల్తా పడిందని పలువురు అంటున్నారు. నిత్యం పలు గ్రామాల నుంచి రైతులకు సంబంధించి, ధాన్యం లారీలు, లారీల లోడు తో కొబ్బరి మొక్కలు ఈ వంతనపై నిత్యం రవాణా అవుతుంటాయి. ఈ చిన్న వంతెన లారీల లోడుతో వెళ్తున్నప్పుడు, కార్లు మలుపు తిప్పేటప్పుడు ఇబ్బందికరంగా మారిందని ఆ గ్రామంకు చెందిన పలువురు అంటున్నారు. కావున ఇక్కడ భారీ వాహనాలు వెళ్లే విధంగా పెద్ద వంతెన నిర్మించాలని, దీనికోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ను గగ్గి పర్రు, అడవిపాలెం, అప్పన్న చెరువు, పెనుమదం గ్రామాలకు చెందిన పలువురు కోరుతున్నారు.



# పారిశుద్ధ్య పనులు వేగవంతం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను వేగవంతం చేశామని ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. సోమవారం పీటర్ చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తతో పాటు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్తను జేసీబీ సహాయంతో తొలగించి, కాలువల్లో పేరుకుపోయిన పూడికను కూడా తొలగించినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని, మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా పారిశుధ్య సమస్యలు ఉంటే ఆయా గ్రామాల కార్యదర్శులకు తెలియజేస్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



# ఉపాధ్యాయుల సుదీర్ఘ సేవలకు ఘన సన్మానం

-30 ఏళ్లకు పైగా విద్యాసేవలు.. వేలాది మంది విద్యార్థుల తీర్చిదిద్దడం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఎస్. విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ బొప్పన శ్రీనివాస్, తోటపల్లి పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు ఎన్. డేవిడ్ రాజు, నుగొండపల్లి జెడ్పీ బఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు చి. వెంకటేశ్వరరావు, సింహాద్రి అప్పారావుపేట పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు వి. పద్మశ్రీ పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. 30 సంవత్సరాలకు పైగా విద్యారంగంలో సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో వారు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. మండల విద్యాధికారులు ఎం. సత్యనారాయణ, ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత, బివిఎస్ లక్ష్మి, ఎస్ వెంకటలక్ష్మి,కే శ్రీనివాస్,జేవిఆర్, ఐవి. రవికుమార్, సువర్ణతో పాటు గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారిని అభినందించారు. పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, వారి పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# ఏలూరులో సెప్టెంబర్, 12వ తేదీన మెగా జాబ్ మేళా.

-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



జిల్లాలో 800 మంది నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాల కల్పనకు సెప్టెంబర్, 12వ తేదీన ఏలూరులో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్ర బాబుతో కలెక్టర్ చర్చిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని గ్రీన్ టెక్ ఇం డియా లిమిటెడ్ కంపెనీలో 800 మెషిన్ ఆపరేటర్ ఉద్యోగాల కోసం ఏలూరులో ఈనెల 12వ తేదీన ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు ఉద్యోగ మేళాకు స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు డిపార్ట్మెంట్ కౌసలం కార్యక్రమం ద్వారా నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులు అయి న 2303 మంది నిరుద్యోగ యువతీ యువకులతో పాటు అర్హత కలిగిన ఎవరైననూ పాల్గొన వచ్చున్నారు. ఈ విషయంపై జిల్లాలోని అందరు మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడీఓ లతో పాటు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్ సచివాలయాల సిబ్బంది అత్యధిక ప్రాధాన్యత నిచ్చి షార్ట్ లిస్టు చేయబ డిన మొత్తం 2303 అభ్యర్థులతో బాటు అర్హతలున్న ఇతర నిరుద్యోగ యువతీ యువకులు తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్ర బాబు, స్వర్ణగ్రా మ,స్వర్ణవార్డు జిల్లా అధికారి జి.వెంకట నాయుడు, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి.

-జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ( మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం. జె.అభిషేక్ గౌడ,అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సంధీఫ్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో లు కె.లక్ష్మీప్రసన్న, యం.వి. రమణలు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా లబ్ధిదారులు సంతృప్తిని దృష్టిలో ఉంచుకుని పరిష్కారం అందించాల్సిన బాధ్యత అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలోనూ కాలువ ప్రక్షాళన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే చింతమనేని

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



దెందులూరు నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. కృష్ణా కెనాల్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు తాగునీరు చేరేలా సీతంపేట వద్ద కాలువ ప్రక్షాళన పనులను సోమవారం తెల్లవారుజాము నుంచే స్వయంగా పర్యవేక్షించారు. కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాలువ వద్ద గొడుగు పట్టుకుని నిలబడి, జేసీబీల సహాయంతో కాలువలో పేరుకుపోయిన గుర్రపునాచు, కర్రనాచు, తుమ్మ చెట్లను తొలగించే పనులను పరిశీలించారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా వర్షంలోనూ క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే స్వయంగా పనులను పర్యవేక్షించడంపై కూటమి నాయకులు, స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

2009 విద్యా హక్కు చట్టాన్ని ఏలూరు జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, చట్టాన్ని అమలు చేయని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ కోరారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ కళాశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా దళితసేన అధ్యక్షులు దిరిసిపాం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దెందులూరు నియోజకవర్గంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చల్లచింతలపూడి-కంద్రిగ నరసింహాపురం రహదారి నిర్మాణానికి రూ.1.38 కోట్ల APRESP-PRR ప్లెయిన్ గ్రాంటు నిధులతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. స్థానిక ఎన్నికల్లో మోసపు మాటలను నమ్మకుండా అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. గ్రామ స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.లక్ష మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పెరుగుగూడంలో రామాలయంలో పూజలు నిర్వహించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామస్తుల వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.

# స్మశానవాటికలో కనీస సౌకర్యాలు కల్పించండి

## సబ్ కలెక్టర్‌కు నూజివీడు బిజెపి వినతి



కల్పించండి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణ పరిధిలోని రామన్నగూడెం రహదారిలో ఉన్ జన్న స్మశానవాటికకు కనీస సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయాలని బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్ అధికారులను కోరారు. ఈ మేరకు అయన పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వేదికలో వినతి పత్రం అందచేశారు.స్మశానం మొత్తం ముళ్లకంపలు, పిచ్చి మొక్కలతో నడవటానికి వీలు లేకుండా ఉందని,వాటిని తొలగించి దహన సంస్కారం నిర్వహించేందుకు షెడ్లు,స్నానాలు చేసేందుకు నీటి సదుపాయంతో పాటు దుస్తులు మార్చుకొని వేచివుండేందుకు గదితో పాటు స్మశాన వాటిక చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని రాజశేఖర్ కోరారు.

**స్పోర్ట్స్ మల్టీ కాంప్లెక్స్ నిర్మించాలి**

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా క్రీడారంగాభివృద్ధికి ఖేలో ఇండియా పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నదని తద్వారా నియోజకవర్గ ముఖ్యకేంద్రాలలో క్రీడా ప్రాంగణాల అభివృద్ధితో పాటు స్పోర్ట్స్ మల్టీ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు.దీనిలో భాగంగా కళలకు పుట్టినిల్లుగా పేరొందిన నూజివీడులో ఖేలో ఇండియా పథకం ద్వారా నిధులు మంజూరు చేసి క్రీడా సంబంధిత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాజశేఖర్ కోరారు.

**వేంకటాద్రిపురంలో ఉపాధి కూలీలకు పని కల్పించండి**

నూజివీడు మండలం వెంకట్రాద్రిపురం గ్రామంలో ఉపాదిహామీ పథకం కూలీలు పని లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మండల బిజెపి అధ్యక్షుడు నక్కా నాగ శివ, ప్రధాన కార్యదర్శి మరీదు శ్రీకాంత్ గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందచేశారు.గత మూడు సంవత్సరాలుగా ఉపాధి పనులు లేకపోవడం వలన గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీబీజీ రాంజీ పథకం ద్వారా ఉపాధి కల్పించి గ్రామంలో రహదారులు, పక్కా డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టరు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కేసు... బిజెపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్ల పవన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లా హల్ద్వాని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో, స్థానిక రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ పతిపక్ష నాయకుడు శ్రీ మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభను బిజెపి మనువాదులు నాయకులు దళితుడైన మల్లి ఖార్జున ఖర్గే ను అవమానపరిచే విధంగా ఒక దళితుడు నడచిన నేలను"శుద్ధి కార్యక్రమం" (పురిఫికేషన్ రిట్యుయల్ )పై చేసిన వారిపై కేసు పెట్టమని గత 20 రోజులుగా దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దళిత సంఘాలు నిరసనలు పోరాటాలు చేస్తుంటే పట్టించుకోనీ కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులు తిరిగి రాహూల్ గాంధీ పైనే ఆగస్టు 29న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలను వ్యాఖ్యలను వక్రీకరించి ఎస్సీ /ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం, 1989 లోని సెక్షన్లు మరియు భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్లు 196 (వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించడం), 299 కింద ఈ కేసు నమోదు కేసు నమోదు చేయడం బిజెపి కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనం అని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినాక దేశంలో దళిత గిరిజన ప్రజలపై దళిత గిరిజన మహిళపై జరిగిన దాడులు అఘాయిత్యాలు పై నిష్పక్షపాతంగా కేసులను నమోదు చేసినట్లయితే ఆ కేసుల సంఖ్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ను సాధించేదనిఇది కచ్చితంగా రాజకీయ వేదింపుల్లో భాగమని ఈ దేశంలో దళిత గిరిజనులకు వారి హక్కులను కాపాడేందుకే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తెచ్చిందని ఈ దేశంలో దళిత గిరిజనులకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీపై గాంధీ కుటుంబం పై ఇలాంటి కేసులు పెట్టడం బిజెపి నీచ రాజకీయాలను మరోసారి బయట పెట్టిందని,ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టించిన రాహుల్ గాంధీ దళిత గిరిజన వెనకబడిన కులాల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటాడని వారు చేసే ఎలాంటి పోరాటాలకైనా యువజన కాంగ్రెస్ తరపున మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడమైనది.ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లా హల్ద్వాని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో, స్థానిక రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ పతిపక్ష నాయకుడు శ్రీ మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభను బిజెపి మనువాదులు నాయకులు దళితుడైన మల్లిఖార్జున ఖర్గే ను అవమానపరిచే విధంగా ఒక దళితుడు నడచిన నేలను"శుద్ధి కార్యక్రమం" (పురిఫికేషన్ రిట్యుయల్ )పై చేసిన వారిపై కేసు పెట్టమని గత 20 రోజులుగా దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దళిత సంఘాలు నిరసనలు పోరాటాలు చేస్తుంటే పట్టించుకోనీ కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులు తిరిగి రాహూల్ గాంధీ పైనే ఆగస్టు 29న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలను వ్యాఖ్యలను వక్రీకరించి ఎస్సీ /ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం, 1989లోని సెక్షన్లు మరియు భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్లు 196 (వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించడం), 299 కింద ఈ కేసు నమోదు కేసు నమోదు చేయడం బిజెపి కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనం అని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినాక దేశంలో దళిత గిరిజన ప్రజలపై దళిత గిరిజన మహిళపై జరిగిన దాడులు అఘాయిత్యాలు పై నిష్పక్షపాతంగా కేసులను నమోదు చేసినట్లయితే ఆ కేసుల సంఖ్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ను సాధించేదని ఇది కచ్చితంగా రాజకీయ వేదింపుల్లో భాగమని ఈ దేశంలో దళిత గిరిజనులకు వారి హక్కులను కాపాడేందుకే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తెచ్చిందని ఈ దేశంలో దళిత గిరిజనులకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీపై గాంధీ కుటుంబం పై ఇలాంటి కేసులు పెట్ట డం బిజెపి నీచ రాజకీయాలను మరోసారి బయట పెట్టిందని, ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టించిన రాహుల్ గాంధీ దళిత గిరిజన వెనకబడిన కులాల పక్షాన నిరంతరం పోరా టాలు చేస్తూనే ఉంటాడని వారు చేసే ఎలాంటి పోరాటాలకైనా యువజన కాంగ్రెస్ తరపున మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడమైనది.

# జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులకు పిలుపునిచ్చారు.సోమవారం బర్రింకాలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు, వేడుకలు, ర్యాలీలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.ప్రతి గ్రామంలో జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. టి. నరసాపురం మండలంలో ప్రత్యేకంగా భారీ స్థాయిలో జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి జనసేన నాయకులు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ ర్యాలీలతో కార్యక్రమాలను ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, పేదలు, నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఈ వేడుకల్లో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు బండారు అనిల్ కుమార్, రూపా సత్యనారాయణ, పద్దం వెంకటకృష్ణ, వామిశెట్టి మధు, కొప్పుల రాజేష్, చిరంజీవి, మేచినేని సంజయ్, మంత్రి గోపాలకృష్ణ, కంపసాటి రమేష్, తొమ్మిదేళ్ల శ్రీను, జట్ల సత్యనారాయణ, నవీన్, పూనెం రాజా, సంకుల రామకృష్ణ, మారిశెట్టి సాయి మణికంఠ, శౌంఠి రామకృష్ణ, సింగూలూరి ఏసుబాబు, గోలిశెట్టి శ్రీనివాస్, కరాటం సతీష్, తొమ్మిదేళ్ల దుర్గా ప్రసాద్, గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావాలి

## జీలుగుమిల్లిలో 'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ప్రధాన కూడలిలోని యాంద్ర వారి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బ్యాంకు సిబ్బంది, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంకు సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జీలుగుమిల్లి ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోల్డ్ లోన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా బ్యాంకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నమ్మకమైన సేవలు అందిస్తూ బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వ్యాపారులు, రైతులు, చిరు ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహకారం అందించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.జీలుగుమిల్లి ప్రాంతంలో మరిన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు ఏర్పడి స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి తోడ్పడే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ తాణికొండ రాము, సీబీఎం దొడ్డ సాయి కిరణ్, మేనేజర్ ముదిగొండ సుదర్శన్, సిబ్బంది అనూష, వంశీ, అజయ్, లక్ష్మణ్, భార్గవ్, కూటమి నాయకులు రూపా సత్యనారాయణ, చిర్రి నాగరాజు, కుంజా రమేష్, ధనుంజయ్, నాలి శ్రీనివాస్, యాంద్ర శేఖర్, మద్దాల రమేష్, గద్దే సుబ్రహ్మణ్యం, కక్కిరాల శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లో కెల్లా అన్నదానమే మహోత్తమం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- పలివెల ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో రెండేళ్ల అన్నదాన సేవలకు అభినందనలు.
- రాజగోపురం, కోనేరు అభివృద్ధికి కృషి చేస్తామని హామీ.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

దానాలన్నింటిలో అన్నదానమే అత్యున్నతమైనదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం భారతీయ సంస్కృతి గొప్పతనమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పలివెల ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి రెండేళ్లు పూర్తైన సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో పలివెల ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయం ఒకటని, దేవాలయ అభివృద్ధి చెందితే చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికీ దోహదపడుతుందని అన్నారు. ఈ పురాతన క్షేత్రంలో ప్రతిరోజూ 500 నుంచి 600 మంది భక్తులకు, పర్వదినాల్లో రెండు వేల మందికి వరకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదాన సేవలను నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు, మురళి, రాంబాబు, రామకృష్ణ, రావూరి వెంకటేశ్వరరావు, తాతాజీ బృందంతో పాటు దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. సమాజం సుభిక్షంగా ఉండాలంటే దైవానుగ్రహం అవసరమని, ఆలయాలు అభివృద్ధి చెందితే స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, కోనేరు అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పలువురికి సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు సోమవారం డాక్టర్ విద్యాతోభి, డాక్టర్ నర్సవాణి, డాక్టర్ సుజయశ్రీ ,సోమవారం శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్నారు.వీరిని ఆలయకార్యనిర్వహణాధికారి వారు వారిని శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ గారు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, సూపరింటెండెంట్ వాసు మరియు ఆలయ ఇబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఈతాకుల శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా తనను నియమించినందుకు రాష్ట్ర అధ్య క్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర కార్యదర్శి దొడ్డ నాగరాజు, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్‌లకు శోభనాపురం గ్రామానికి చెందిన ఈతా కుల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శ్రీనివాసరావు నియామకంపై శోభనాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కొండ కాలనీకి మంత్రి సారథి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



మంగళవారం ఆగిరిపల్లి గ్రామంలోని కొండ కాలనీలో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటిం చనున్నారు. ఈ సందర్భంగా డోర్‌టు డోర్ కార్యక్రమంలో పాల్గొని కాలనీ వాసుల సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయనున్నారు. అలాగే కొండ కాలనీ వాసుల తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించనున్నారు.

## నూజివీడు ఏరియా ఆసుపత్రికి ఎలక్ట్రిక్ బెడ్, వీల్‌చైర్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నూజివీడు ఏరియా ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ బెడ్, ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను అందించారు. మంత్రి తండ్రి కొలుసు పెద్ద రెడ్డయ్య పేరుతో ఏర్పాటు చేసిన కొలుసు పెద్ద రెడ్డయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.లక్ష విలువైన పరికరాలను ఆసుపత్రికి అందించగా, ఆసుపత్రి పర్యవేక్షకురాలు పద్మజ స్వీకరించారు. రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## పీ.జీ.ఆర్.ఎస్. అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలి

-కలెక్టర్ :ఆర్. మహేష్ కుమార్.



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో కూడిన పరిష్కారాలను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా, ప్రతి అర్జీని ప్రత్యేకంగా పరిశీలించి అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు.సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, డీఆర్వో వి. సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ డి. రాంబాబు, సమగ్ర శిక్ష ఏపీఓ మమ్మి, డీఎల్డీవో విజయలక్ష్మి తదితర అధికారులతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.పీజీఆర్ఎస్‌లో మొత్తం 185 అర్జీలు అందాయి. భూ రికార్డుల ఆన్‌లైన్ నమోదు, రీ-సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, ఇంటి స్థలం, గృహ నిర్మాణం, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు, రోడ్ల మంజూరు తదితర సమస్యలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు.ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ, సమస్య స్వభావాన్ని బట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమస్యను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు.అర్జీదారుల సమస్యలను కేవలం కార్యాలయ స్థాయిలోనే కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం నాణ్యతతో కూడిన, సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు.పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను కూడా నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రజలు తమ సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల కోసం 1100 టోల్‌ఫ్రీ నంబర్, 'మీకోసం' ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే తమ అర్జీ పరిష్కార పురోగతిని నేరుగా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.ప్రజలు తమ పరిధిలోని డివిజన్, మండల, స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో కూడా అధికారులకు తమ సమస్యలను సమర్పించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 01 సెప్టెంబరు 2026

# మరువను మరిచారా శుభ్రత చర్యలు ఎక్కడ

## ప్రధాన రహదారిలో పెరిగి ముళ్లపొదలు

## పట్టించుకోని అధికారులు!



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధిలోని శ్రీ రంగరాయల చెరువు మరువ శుభ్రతను అలాగే మరువ నుంచి నీటి ప్రవాహానికి రోడ్డు పూర్తిగా దెబ్బతినడం తో కంకర రాళ్లు తో రహదారి దర్శనమిచ్చే పరిస్థితి నెలకొంది రెండు సంవత్సరాలుగా మరువను మరిచారు అధికారులు ప్రధాన రహదారి వెంట భారీగా పెరిగిపోయిన ముళ్లపొదలు స్థానికులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. రహదారి పక్కన పెరిగిన పొదలు మార్గాన్ని ఆక్రమించడం తో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు తెలుస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారిపై ప్రయాణించే వారికి ఈ ముళ్లపొదలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిలోనే ఈ పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు శుభ్రత చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరువను పూర్తిగా మరిచారా శుభ్రత చర్యలు ఎందుకు చేపట్టడం లేదు అంటూ స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట పెరిగిపోయిన ముళ్లపొదలను తొలగించి, రహదారిని శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యలు పోలీస్ పీజీ ఆర్ఎస్ లో 85 వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. 85 ఫిర్యాదుల స్వీకరణ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ మొత్తం 85 పిటిషన్లను స్వీకరించారు. ఫిర్యాదుల రకాలు కుటుంబ సమస్యలు, భూవివాదాలు, రస్తా తగాదాలు, ఆర్థిక మోసాలు, తదితర అంశాలపై బాధితులు ఎస్పీకి వినతులు సమర్పించారు. కాలపరిమితిలో పరిష్కారం పిటిషన్లను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఎస్పీ ఆదేశించారు. బాధ్యతాయుత సేవలు బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నాగభూషణం, మహిళా డీఎస్పీ శివప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నీటి సమస్యని తీర్చలేక పోతున్నారు

## నీటి సమస్య తీరకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తాం -అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం నాగులగుడ్డం తండాలో గత పది రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాండ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి రూ.1.66 కోట్లు మంజూరు చేసినప్పటికీ, సీసీ రోడ్ల నిర్మాణం మినహా ఇతర అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రజలు ఆరోపించారు. నిర్మించిన సీసీ రోడ్లు కూడా నాణ్యత లేకపోవడంతో కొద్దికాలానికే పగుళ్లు ఏర్పడి చీలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణానికి ఎంత ఖర్చు చేశారనే వివరాలు కూడా ప్రజలకు తెలియడం లేదన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఆర్డీఎస్ఎస్ పథకం కింద తండాలో కరెంట్ స్తంభాలు సగం ప్రాంతంలో మాత్రమే ఏర్పాటు చేసి, మిగిలిన ప్రాంతాన్ని విస్మరించారని ఆరోపించారు. మండలంలో ఒకే తండా ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా,వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. వివరణ కోరగా రెండు కొత్త బోర్లు వేయించడం జరిగింది రెండు రోజుల నుంచి పైపులైన్లు పనులు జరుగుతున్నాయి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు

# తెలుగుభాషా సాహిత్యాలపై శిక్షణా శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

తెలుగు వాడుకభాషోద్యమ పితామహులు గిడుగు రామమూర్తి పంతులు, తెలుగుతేజం ఎన్టీఆర్ లాంటి మహనీయుల ఆశయాలను నేటితరం యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలుగు దేశం జాతీయ ఉపాధ్యక్షులు టి. డి. జనార్ధన్ పిలుపునిచ్చారు. గిడుగు ఫౌండేషన్, శంకరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ కవి డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు జయంతి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి. డి. జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ గిడుగు తెలుగు భాషాసేవల స్ఫూర్తితో ఏకంగా తెలుగు పేరుతో తెలుగుదేశం పార్టీనే స్థాపించారని గుర్తుచేశారు. తెలుగు భాషా సంస్కృతులను విశ్వవ్యాప్తం చేయాలని తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు ట్యాంక్ బండ్ పై తెలుగు కవుల విగ్రహాలను ప్రతిష్ఠించారన్నారు. గిడుగు ఫౌండేషన్ ద్వారా బిక్కి కృష్ణ కాంతికృష్ణలు చేస్తున్న సేవలు అద్భుతమన్నారు. జయప్రభ ఫౌండేషన్ ద్వారా యవతకు తెలుగుభాషా సాహిత్యాలపై శిక్షణా శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. తెలుగు భషా పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కవయిత్రి మోహనశేఖర్ రాసిన "తెలుగు ఆణిముత్యం" మరో కవయిత్రి పార్లపల్లి నాగేశ్వరి రాసిన "వెన్నెల చినుకులు "పుస్తకాలను టి. డి. జనార్ధన్ ఆవిష్కరించారు. రెండు తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు, సంఘసేవకులు వందమందికి గిడుగు జాతీయ పురస్కారాలను టి. డి. జనార్ధన్ చేతులమీదుగా అందజేశారు. సూఫీగురువుడా. ఉమర్ ఆలీషా, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవిశంకర్, సినీనటి కృష్ణవేణి కూతురు నిర్మాత ఎన్ ఆర్ అనురాధాదేవికిలకు గిడుగు జాతీయ జీవనసాఫల్య పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకల్లో విశ్రాంత ఇన్ కంటాక్స్ ఛీఫ్ కమీషనర్ యం. నరసింహప్ప, గిడగు ఫౌండేషన్ అధ్యక్షురాలు కాంతికృష్ణ, శంకరం ఫౌండేషన్ అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, ఇన్ కం టాక్స్ కమీషనర్ జీవన్ లాల్, ప్రముఖకవులు డా. జెల్ది విద్యాధర్, డా. విజయలక్ష్మి పండిట్, భగీరథ, డా. రాధాకుసుమ, డా. కోగంటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. గిడుగు భాషాసేవపై జరిగిన జాతీయ కవిసమ్మేళనం ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. కవులను టి. డి. జనార్ధన్ బిక్కి కృష్ణలు ఘనంగా సన్మానించారు.

# పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదు జిల్లా జాయింట్ కలెక్టర్

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి -ప్రజల సమస్యలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు





చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులు ప్రజల అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలని అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేసి అర్జీదారునికి రసీదు ఇవ్వాలన్నారు.పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెవెన్యూ క్లినిక్ కు 255, నాన్ రెవెన్యూ 231 అర్జీలు వచ్చాయి ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.ఐ.టి లో ఘనంగా 'ఆరంభ్--2026'

## నూతన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఘన స్వాగతం

### క్రమశిక్షణ, నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలకు చేరాలి: ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి

### విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: వైస్ ప్రెసిడెంట్ - హెడ్ ఆఫ్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ -- ఆమ్‌డాక్స్ డా. ఈ.ఎస్. చక్రవర్తి








ప్రజాభూమి, పుట్లూరు.

బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్)లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం కళాశాల ఆధ్వర్యంలో 'ఆరంభ్--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి , వైస్ ప్రెసిడెంట్ ఎ హెడ్ ఆఫ్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ -- ఆమ్‌డాక్స్ డా. ఈ.ఎస్. చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ఈ.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్య కోసం మంచి కళాశాలను ఎంచుకుని చేరడంతోనే విద్యార్థుల బాధ్యత పూర్తికాదన్నారు. కళాశాలలో చేరిన మొదటి రోజు నుంచే నాలుగేళ్ల పాటు ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ, అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. తమ బలాలు, బలహీనతలు, అవకాశాలను గుర్తించి, బలహీనతలను అధిగమిస్తూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. మంచి విలువలు, నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ఎస్ ఆర్ ఐ టి కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో పిల్లలను ఎస్ ఆర్ ఐ టి లో చేర్పించిన తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలను కల్పించేందుకు కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ కళాశాలలోని మౌలిక వసతులు, విద్యా సదుపాయాలు, ప్రయోగశాలలు, ఇతర సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ విభాగాల ప్రత్యేకతలు, విద్యా అవకాశాలు, ప్రయోగశాలలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో డీన్ డా. సాయి చైతన్య కిషోర్, వైస్ ప్రిన్సిపల్ డా. యు. శ్రీనివాసులు, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. రంజిత్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అమలులో జిల్లా టాప్ లో నిలవాలి..

## - : జిల్లాలో సజావుగా ఎస్ఐఆర్ ను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ అభినందన..



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026) అమలులో జిల్లా మంచి పేరు తెచ్చుకుని రాష్ట్రంలోనే టాప్ లో నిలవాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి అనంతపురం జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలో సజావుగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)ను నిర్వహించినందుకు, బాగా పని చేసినందుకు జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ అభినందించారు. అలాగే డిఆర్ఓ, ఈఆర్ఓలు కూడా బాగా పని చేశారని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ తనకు ఎలక్షన్ అబ్జర్వర్ గా 19 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉందని, దేశంలో 9 రాష్ట్రాలకు ఎలక్షన్ అబ్జర్వర్ గా పని చేశానని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రతి ఒక్కరూ పోటీతత్వంతో పని చేయాలని, ముందస్తు ప్రణాళికతో టీం వర్క్ తో పనిచేసి రాష్ట్రంలో మన జిల్లా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడాలన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)లో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓతో వచ్చి మాట్లాడాలని, వారికి సమస్య చెప్పాలని, దీనిని ఎలా పరిష్కరించాలి అని అడగాలని, సమస్యలను సజావుగా పరిష్కరించుకునేలా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సమయపాలన ప్రకారం క్రాస్ వెరిఫికేషన్, క్రాస్ కమ్యూనికేషన్ చేయాలన్నారు. ఎస్ఐఆర్ డేటా నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, డేటా దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. డ్రాఫ్ట్ కాపీలను పరిశీలించకుండా ప్రచురించకూడదన్నారు .విధుల పట్ల అంకితభావం, పరస్పర సహకారంతోనే అనుకున్న లక్ష్యాల సాధన సాధ్యమవుతుందని అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. సమర్థవంతమైన పాలన, పనుల సకాల పూర్తికి అధికారులు, సిబ్బంది మధ్య పరస్పర అవగాహన, సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. పని ప్రదేశంలో పోటీ తత్వం తో పాటు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. చేసే పనిలో ఎల్లప్పుడూ పోటీతత్వాన్ని ప్రదర్శించాలని, సమాచారం లేదా పనికి సంబంధించిన సందేహాలు ఉన్నప్పుడు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా క్రింది స్థాయి సిబ్బందిని అయినా అడిగి తెలుసుకోవడంలో ఎలాంటి తప్పు లేదని, ఇది కేవలం జ్ఞాన మార్పిడి మాత్రమేనన్నారు. అధికారుల మధ్య, సిబ్బంది మధ్య సమర్థవంతమైన సమాచార మార్పిడి ఉండాలని, సమస్యలను తమలోనే చర్చించుకుని పరిష్కరించుకోవడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. నిర్ణీత గడువు కంటే ముందే ఎస్ఐఆర్ పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. 30 రోజుల వ్యవధి ఉన్న పనిని, రోజువారీ లక్ష్యాన్ని పెంచుకుని 15 నుండి 18 రోజుల్లోనే పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని, దీనివల్ల చివరి నిమిషంలో ఒత్తిడి ఉండదని, అధికారులు బాగా పనిచేయగలుగుతారన్నారు. కంప్యూటర్లు, సర్వర్లు, ఎలక్ట్రికల్ వైరింగ్ మరియు సాంకేతిక పరికరాలను క్రమం తప్పకుండా వారానికోసారి తనిఖీ చేయించాలన్నారు. అత్యవసర సమయంలో పనులకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ జనరేటర్ల వంటి ఏర్పాట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చివరి నిమిషంలో పనులను పెండింగ్‌లో పెట్టకుండా ముందస్తు ప్రణాళికతో, జట్టుగా పనిచేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)కు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు 100 శాతం పంపిణీ చేశామని, ఈఎఫ్ ల డిజిటలైజేషన్, ఏ.ఎస్.డి.డి (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డబుల్ ఓటర్స్), డ్రాఫ్ట్ పబ్లికేషన్, మ్యాప్డ్ కేసులు, అనమలీస్ వివరాలు, నోటీసుల డెలివరీ, విచారణలు, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు, తదితర వివరాలను వివరించారు. జిల్లాలో సజావుగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఈఆర్ఓలు అనంతపురం ఆర్డీఓ ప్రేమంత్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, ఎస్డీసిలు రామ్మోహన్, రమేష్ రెడ్డి, కిరణ్మయి, రవిశంకర్ రెడ్డి, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎలక్షన్ డిటిలు, పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల తుది జాబితా విడుదల

## -ప్రజల అవగాహన కల్పించుకోవాలి

## -ఎంపీడీఓ దామోదరమ్మ



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా హిందూపురం మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రజల అవగాహన, సమాచారార్థం అందుబాటులో ఉంచామని ఎంపీడీఓ దామోదరమ్మ తెలిపారు. ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలను ముందుగానే తెలుసుకుని, ఎన్నికల సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు. సోమవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద, అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద తుది పోలింగ్ స్టేషన్ల జాబితాలను ఎంపీడీఓ దామోదరమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో తుది పోలింగ్ స్టేషన్ల జాబితాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ముఖ్యమైన ప్రదేశాల్లో జాబితాలను ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీడీఓ దామోదరమ్మ సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా పంచాయతీ కార్యదర్శులు తుది పోలింగ్ స్టేషన్ల జాబితాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల ప్రజలు పంచాయతీ కార్యాలయాలను సందర్శించి తమ గ్రామానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ వివరాలను పరిశీలించుకునేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ తుది జాబితాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వివరాలపై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్ డి శివకుమార్, ఉపాధి హామీ పథకం ఏపీఎం లలిత, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కోర్సుల ఫీజుల పెంపును వెంటనే రద్దు చేయాలి

## -పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఫీజుల భారం మోపొద్దు

## -వైద్య విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం అడ్డుకోవాలి-పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ వైద్య, దంత వైద్య కళాశాలల్లో వైద్య పట్టా, దంత వైద్య పట్టా కోర్సుల ఫీజులను 10 శాతం, వైద్య పీజీ కోర్సుల ఫీజులను 15 శాతం పెంచడం అన్యాయమని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా సోమవారం నిరసన వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే యాజమాన్య కోటా, విదేశీ భారతీయుల కోటా ఫీజులు భారీగా ఉన్నాయని, తాజాగా ఫీజుల పెంపుతో పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. పిల్లలను వైద్య విద్య చదివించేందుకు తల్లిదండ్రులు అప్పులు చేయడం, భూములు అమ్ముకోవడం, ఆస్తులను తాకట్టు పెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫీజుల పెంపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కారణం చూపుతూ జూనియర్ వైద్యుల ఉపకార వేతనం పెంపును ప్రభుత్వం తిరస్కరిస్తూ, మరోవైపు ప్రైవేట్ వైద్య కళాశాలల ఫీజులను పెంచడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఫీజుల నియంత్రణ కమిటీ పేరుతో తల్లిదండ్రులు, విద్యార్థులతో సమగ్ర చర్చ లేకుండా ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఫీజుల పెంపును ఉపసంహరించడంతో పాటు అదనపు వసూళ్లపై కఠిన నియంత్రణ విధించాలని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్యా రుణాలపై రాయితీలను పెంచాలని కోరారు. వైద్య విద్య వ్యాపారం కాదని, విద్యార్థుల భవిష్యత్తును ఫీజుల భారంతో ప్రశ్నార్థకం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అనుదీప్, నందీష్, నాగేంద్ర, అభి, రవి, నంజుఃదేశ్వర, వెంకటేష్, వలిసాబ్, మాలిక్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత మాటల్లోనేనా..? రాజంపేట కూటమిలో అంతర్గత పోరు!

## -బహిరంగ వేదికలపై ఒక్కటే అంటున్న నేతలు.. - క్షేత్రస్థాయిలో మాత్రం వర్గ విభేదాలు - ఆందోళనలో కార్యకర్తలు



రాజంపేట, ప్రజాభూమి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో కూటమి రాజకీయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అధికారంలో ఉన్న కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడటంతో పాటు, ఆయా పార్టీల్లో అంతర్గత విభేదాలు కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బహిరంగ సభలు, సమావేశాల్లో మూడు పార్టీలు ఐక్యంగా ఉన్నామని నేతలు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. రాజంపేట నియోజకవర్గాన్ని వైసీపీ కైవసం చేసుకోవడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి టీడీపీ కార్యకర్తల్లో ఒకరకమైన అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓటమి అనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు కూడా కేడర్‌పై ప్రభావం చూపినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం చమర్తి జగన్మోహన్ రాజుకు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో పార్టీ శ్రేణుల్లో కొంతమంది అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఆయన నాయకత్వంలో పనిచేస్తుండగా, మరికొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే చర్చ ఉంది. ఇక కొందరు నాయకులు తమతమ వర్గాలతో విడివిడిగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో నియోజకవర్గంలో టీడీపీ మూడు వర్గాలుగా ఉన్న పరిస్థితి కనిపిస్తోందని కార్యకర్తలు పేర్కొంటున్నారు. అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, అధికారంలో ఉన్న కొందరు నాయకులు అధికారం వచ్చిన తరువాత పార్టీలో చేరిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తి క్షేత్రస్థాయి కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం లేదని కొందరు టీడీపీ కార్యకర్తలు పలుమార్లు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. అయితే సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడంతో కేడర్‌లో నిరుత్సాహం నెలకొందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ విభేదాలకు ముగింపు పలికి అందరినీ సమన్వయం చేసే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని టీడీపీ శ్రేణులు కోరుతున్నాయి. కూటమిలో మరో భాగస్వామి అయిన బీజేపీ పరిస్థితి కూడా నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాలు, కార్యక్రమాల్లో పార్టీ ఉనికిని చాటుతున్నప్పటికీ గ్రామస్థాయిలో బలమైన కేడర్‌ను నిర్మించడంలో వెనుకబడిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలాలు, గ్రామాల్లో పార్టీని విస్తరించాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం, పవన్ కల్యాణ్ అభిమానులు జనసేనకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఆ బలాన్ని రాజకీయంగా మలచడంలో పార్టీ నాయకత్వం విఫలమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల, గ్రామస్థాయిలో పార్టీ విస్తరణకు అవసరమైన కార్యక్రమాలు పెద్దగా కనిపించడం లేదని కొందరు కార్యకర్తలు అంటున్నారు. అదే సమయంలో పార్టీ నాయకత్వం కోసం ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్న పరిస్థితి కూడా కేడర్‌లో అయోమయానికి కారణమవుతోందనే అభిప్రాయాలు ఉన్నాయి. పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తామని పలువురు నాయకులు చెబుతున్నట్లు తెలుస్తోంది. మూడు పార్టీల నేతలు బహిరంగ వేదికలపై ఐక్యతను చాటుతున్నప్పటికీ, గ్రామస్థాయిలో మాత్రం సమన్వయం కొరవడుతోందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలు, స్థానిక రాజకీయ వ్యవహారాల్లో టీడీపీకి ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోందనే భావన జనసేన, బీజేపీ శ్రేణుల్లో ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. దీంతో మిగతా పార్టీలకు చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు తమకు పెద్దగా ప్రాధాన్యత లేదన్న భావనతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే చర్చ సాగుతోంది. ఇప్పటికే గ్రామస్థాయిలో వర్గ విభేదాలు, నాయకత్వ పోటీలు, సమన్వయ లోపాలు కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజంపేట కూటమికి కీలక పరీక్షగా మారనున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం అత్యంత కీలకం కానుంది. అంతర్గత విభేదాలను పరిష్కరించి, కేడర్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంతో పాటు గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కూటమి శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. కూటమి నేతల మధ్య సమన్వయం పెరిగి, కార్యకర్తల సమస్యలకు పరిష్కారం లభిస్తేనే స్థానిక ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# శాస్త్రోక్తంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

## - కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నేతలు



సిద్ధవటం, ప్రజాభూమి: శ్రీశైల దేవస్థానం దత్తత దేవాలయమైన సిద్ధవటంలోని శ్రీకామాక్షీసమేత సిద్ధవటేశ్వరస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా కొనసాగిన ధ్వజస్తంభ మహోత్సవంలో భాగంగా ఉదయం వేదపారాయణాలు, జపాలు నిర్వహించి, నిర్ణీత సుముహూర్తంలో ఉదయం 10.51 గంటలకు ధ్వజస్తంభాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం ఆలయ ఆగమ సంప్రదాయాల ప్రకారం ఎనిమిది దిక్కుల్లోని దేవతలకు బలిహరణ, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అవభృథం, మహదాశీర్వచనంతో కార్యక్రమాలు ముగిశాయి. ఆలయంలో ధ్వజస్తంభానికి విశిష్టమైన ప్రాధాన్యత ఉందని, ఉత్సవాది కార్యక్రమాల్లో ధ్వజారోహణకు ఇది అత్యంత అవసరమని వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ, ధర్మకర్తల మండలి సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ సిద్ధవటం, జ్యోతి ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలను సందర్శించేలా విస్తృత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం దత్తత తీసుకున్నప్పటి నుంచి ఆలయ కైంకర్యాలను ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తున్నామని, భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో స్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు వై. విజయకుమార్, వేదపండితులు గంటిరాధాకృష్ణశర్మ అవధాని, వైదిక సిబ్బంది, అర్చకులు, అధికారులు, సిబ్బంది కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి, నాణ్యత తగ్గితే చర్యలు తప్పవు

## - ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్మార్ట్ కిచెన్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, కోడిగుడ్లను ఆయన పరిశీలించారు. ఏయే పాఠశాలలకు భోజనం వెళుతోందనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. భోజన నాణ్యత తగ్గితే సహించేది లేదని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని హెచ్చరించారు.



# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ఖండిస్తూ కడపలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

### కుల వివక్షతో కూడిన శుద్ధికరణకు పాల్పడిన బీజేపీ కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## బండి జకరయ్య కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్

ప్రజా భూమి, కడప సిటీ :




కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారి ర్యాలీ జరిగిన ప్రదేశంలో బీజేపీ కార్యకర్తలు కుల వివక్షను ప్రదర్శిస్తూ నిర్వహించిన శుద్ధికరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిపైనే ఉత్తరాఖండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రవీంద్ర నగర్, కడపలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సూచనలతో, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండిజకరయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీజరిగింది. ఈసందర్భంగా బండి జకరయ్య మాట్లా డుతూ దేశంలో కుల వివక్ష కు తావులేకుండా రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేయడం ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమ ని విమర్శించారు. ఒకవైపు కులవివక్షతోకూడినచర్యలకు పాల్పడినవారిపైచర్యలు తీసుకోవాల్సి ఉండగా, ఆ ఘటననుప్రశ్నించినరాహుల్ గాంధీపైఎఫ్ఐఆర్నమోదు చేయడం అన్యాయమని అన్నారు. బీజేపీ కార్యకర్తలు నిర్వహించిన కుల వివక్షతో కూడినశుద్ధికరణకార్యక్రమానికిబాధ్యులైనవారిపైఉత్తరాఖండ్ ప్రభుత్వం తక్షణమే కేసులునమోదుచేసి, చట్టపరమైనచర్యలుతీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని, భారతరాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, దినకర్, జాబిర్ అలీ, కేకేసీ కడప నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, రాయుడు, జహూర్ అహ్మద్, మహమ్మద్ హుస్సేన్, రెడ్డి బాబు, ఖాజాపీర్, ప్రత్యూష్, సునీల్, బాలాజీ, విగ్నేష్, జస్వంత్, చక్రి, వన్నూరు సాబ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పులివెందులలో జగన్ ప్రజా దర్బార్ - రేపు ఇడుపులపాయలో వైఎస్ఆర్ వర్ధంతి

ప్రజాభూమి, పులివెందుల




మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటన కోసం నేడు పులివెందులకు రానున్నారు. మంగళవారం బెంగళూరు నుండి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పులివెందుల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా భాకరాపురంలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. ప్రజల సమస్యలు విని, పార్టీ శ్రేణులతో సమావేశం అవుతారు. రాత్రికి పులివెందుల నివాసంలో నే బస చేస్తారు. రేపు సెప్టెంబర్ 2న ఉదయం పులివెందుల నుండి ఇడుపులపాయకు బయలుదేరి 7.45 గంటలకు చేరుకుంటారు. వైఎస్ఆర్ ఘాట్ వద్ద జరిగే దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పిస్తారు.

# పులివెందులపై చంద్రబాబుకు ఎందుకంత కక్ష? - ఎంపీ అవినాష్ రెడ్డి ధ్వజం

## కూటమి ప్రభుత్వం కూతల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదు


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం ఏంటని, పులివెందుల అంటే చంద్రబాబుకు ఎందుకంత చిన్నచూపు, ఎందుకంత కక్ష అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. సోమవారం తన నివాస ప్రాంగణంలో నిర్వహించి న ప్రజా దర్బార్‌లో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు చంద్రబాబు 26 నెలలుగా మాయమాటలు చెబుతూ వెన్నుపోటు పొడుస్తున్నారని, వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ అమలు చేసిన పథకాలన్నీ కొనసాగిస్తామని, అదనంగా కొత్త పథకాలు తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక అన్నింటినీ విస్మరించారని అన్నారు. వాలంటీర్లకు వెన్నుపోటు పొడిచారని, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి ఇస్తామని, నిరుద్యోగులకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక అవస్థలు పడుతుంటే పట్టించుకునే నాథుడు లేదని, ఆరోగ్యశ్రీ పథకాన్ని అటకెక్కించారని ఆరోపించారు. అంతకుముందు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎంపీ సావధానంగా విన్నారు. కొన్ని సమస్యలను అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఆయన తెలిపారు.

# ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డినిసన్మానించిన ముస్లిం సోదరులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రసూల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్, మహబూబ్ బాషా తదితరులు కలిసి ఆయనను దుశ్శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన జన్మదిన కేకును ఈరోజు ఆయనతో కట్ చేయించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన పేరుమీద ప్రత్యేక ప్రార్థనలు చేసినట్టు వారు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

## - రహదారి తొలగించిన రెవెన్యూ అధికారులు



సిద్ధవటం, ప్రజాభూమి: పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు అందడంతో అడ్డుకట్ట వేసినట్లు సిద్ధవటం తహసీల్దార్ విజయకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం స్థానిక ప్రజలు తమ గృహ అవసరాల కోసం మాత్రమే ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉచితంగా తరలించుకునేందుకు అనుమతించిందన్నారు. అయితే ఉచిత ఇసుక విధానాన్ని అడ్డుపెట్టుకుని ఉక్కాయిపల్లి సమీపంలోని పెన్నా నదిలో ఊరగాయవంక ప్రాంతం వద్ద జేసీబీలతో ఇసుక తవ్వకాలు చేపట్టి కడపకు అక్రమంగా తరలిస్తున్నట్లు రైతులు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో అక్రమ రవాణా జరగకుండా సంబంధిత రహదారిని తొలగించినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తవ్వి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

# కంటి చూపు మరణంతో ఆగకూడదు, నేత్రదానంతో మళ్లీ ప్రకృతిని చూడాలి -- డాక్టర్ ఖాజా మొయినిద్దీన్

ప్రజాభూమి,పులివెందుల,



కంటి చూపు మరణంతో ముగిసిపోకూడదని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు అందించవచ్చని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయినిద్దీన్ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడే గొప్ప అవకాశం నేత్రదానమని, ప్రతి కుటుంబం నేత్రదాన సంకల్పం చేయాలని సూచించారు. సేవాసమితి మెడికల్ ఆఫీసర్ రామతులశమ్మ మాట్లాడుతూ, మరణించిన 9 గంటలలోపు నేత్రాలను సేకరించవచ్చని, కుటుంబ సభ్యులు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. డాక్టర్ రవీంద్ర రెడ్డి, డాక్టర్ నవీన్ మాట్లాడుతూ నేత్రదానం అత్యున్నత మానవతా సేవ అని, అంధత్వాన్ని తగ్గించడంలో కీలకమని అన్నారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు నరేష్, గంగాశేఖర్, సభ్యులు సురేష్, చాంద్ బాషా పాల్గొన్నారు.

# పాఠశాలల్లో జంక్‌ఫుడ్ విక్రయాలను నియంత్రించాలి

## - ఎంఈఓకు వినతిపత్రం అందజేత

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జంక్‌ఫుడ్ విక్రయాలను నియంత్రించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని నేర్పాల్సిన పాఠశాలల్లో అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు కలిగిన చిరుతిళ్లు, శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ జంక్‌ఫుడ్ అందుబాటులో ఉండటం ఆందోళనకరమన్నారు. జంక్‌ఫుడ్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలల ప్రధాన ద్వారాల వద్ద జంక్‌ఫుడ్ విక్రయించే దుకాణాలు, బండ్లపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తని, వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్దీ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓం శాంతి భవన్‌లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఓం శాంతి భవన్‌లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సబ్‌జోనల్ ఇన్‌చార్జి లీలా బెహన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాధాకృష్ణుల విగ్రహాలను సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్య లు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమిని ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలితం లభిస్తుందని బ్రహ్మాండ పురాణం పేర్కొంటుందని తెలిపారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం శ్రీకృష్ణుడు గీతోపదేశం ద్వారా మానవాళికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. సహజ రాజయోగం ద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం, సుఖశాంతులతో కూడిన జీవితం లభిస్తుందని వివరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

# విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## - సీఐ పురుషోత్తం రాజు

ప్రజాభూమి,పులివెందుల



విధుల పట్ల పోలీసు సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ పురుషోత్తం రాజు సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను సానుకూలంగా వినాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి, తిమోతి, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 01 సెప్టెంబరు 2026

# పాడిపేట చెరువుపై మట్టి మాఫియా పంజా!

- 30-40 అడుగుల లోతు గుంతలు.. పది గ్రామాల సాగునీటికి ముప్పు?
- ఇరిగేషన్, మైనింగ్ శాఖల పర్యవేక్షణపై గ్రామస్తుల ఆగ్రహం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

పది గ్రామాలకు పైగా సాగునీటిని అందిస్తూ వేలాది ఎకరాల పంటలకు జీవనాధారంగా ఉన్న పాడిపేట చెరువుపై మట్టి తవ్వకాల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయతీ పరిధిలోని ఈ చెరువులో యంత్రాలతో భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో 30 నుంచి 40 అడుగుల లోతు వరకు గుంతలు ఏర్పడ్డాయని, తవ్విన మట్టిని చెరువు నుంచి బయటకు తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువు నీటిపై ఆధారపడి పది గ్రామాలకు పైగా రైతులు సాగు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో చెరువు ఆకృతిని మార్చే స్థాయిలో తవ్వకాలు జరిగితే భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యంపై ప్రభావం పడటంతో పాటు చెరువు గట్లు, నీటి ప్రవాహ మార్గాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువును పరిరక్షించాల్సిన అధికారులు ఇంత భారీ స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

చెరువులు, నీటి వనరుల సంరక్షణలో ఇరిగేషన్ శాఖకు కీలక బాధ్యత ఉన్నప్పటికీ పాడిపేట చెరువులో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న



తవ్వకాలపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరి పేరుతో మంజూరయ్యాయి? ఎంత పరిమాణంలో మట్టి తవ్వేందుకు అనుమతి ఇచ్చారు? ఏ ప్రాంతంలో, ఎంత లోతు వరకు తవ్వుకోవడానికి అనుమతించారు? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు ఉన్నాయని కొందరు చెబుతున్నారని, మట్టి తవ్వకాలను ప్రశ్నించిన స్థానికులను బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే అనుమతులు ఉన్నాయనే మాటతో విషయం ముగియదని, అనుమతుల పరిధి ఏమిటో, వాస్తవంగా జరుగుతున్న తవ్వకాలు ఆ పరిమితుల్లోనే ఉన్నాయా లేదా అనే అంశంపై అధికారులు తనిఖీ చేయాలని కోరుతున్నారు.

భారీ వర్షాలు వస్తే పరిస్థితి ఏమిటి?

చెరువులో భారీగా గుంతలు ఏర్పడిన నేపథ్యంలో భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసి చెరువు పూర్తిస్థాయిలో నిండితే పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. చెరువు గట్లకు నష్టం వాటిల్లినా, నీటి ప్రవాహ మార్గంలో మార్పులు వచ్చినా దిగువ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదాన్ని అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువు భద్రతపై ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారా? తవ్వకాల వల్ల చెరువుకు ఎలాంటి నష్టం లేదని ఎవరు నిర్ధారించారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నారు.

సమగ్ర విచారణకు డిమాండ్

పాడిపేట చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులో ఎంత మట్టి తవ్వారు? ఎంత పరిమాణంలో తరలించారు? ఎక్కడికి తరలించారు? ఎవరు అనుమతులు ఇచ్చారు? అనుమతించిన ప్రాంతం, వాస్తవంగా తవ్విన ప్రాంతం ఒకటేనా? పరిమితికి మించి తవ్వకాలు జరిగాయా? అనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చెరువుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. "పాడిపేట చెరువు ప్రజల ఆస్తి.. రైతుల సాగునీటికి ఆధారం. మట్టి వ్యాపారం పేరుతో చెరువు భద్రతను దెబ్బతీయడానికి అనుమతించం" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించకపోతే గ్రామస్తులను సమీకరించి ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

అధికారుల వివరణ

ఈ అంశంపై ఇరిగేషన్ శాఖ అధికారులను వివరణ కోరగా.. "మేము ఈ విషయాన్ని పరిశీలిస్తున్నాం. చెరువులో మట్టి తవ్వకాలు జరగకుండా మా వంతుగా అడ్డుకుంటున్నాం. అయినప్పటికీ ఎవరో ఒకరు ఏదో విధంగా వెళ్లి తవ్వకాలు చేపడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. చెరువు పరిరక్షణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం" అని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

# ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్

- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం -- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- పుత్తూరు ఖూా పరిధిలో 27 ఈ-చలాన్లు -- రూ.32,545/- జరిమానా.
- సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కేసులు..



ప్రజా భూమి ప్రతినిధి పుత్తూరు

చలానుకు భయపడి ట్రాఫిక్ నిబంధనలు పాటించకండి.. మీ ప్రాణం, మీ కుటుంబం, ఇతరుల భద్రత కోసం నిబంధనలు పాటించండి.. అని జిల్లా పోలీసు శాఖ ప్రజలకు విజ్ఞప్తి.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, పుత్తూరు డీఎస్పీ గారి పర్యవేక్షణలో పుత్తూరు ఖూా ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ, రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ట్రాఫిక్ ఉల్లంఘనలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఖూా మొబైల్ సిబ్బంది, చీస మొబైల్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వాహన తనిఖీలు చేపట్టారు. పుత్తూరు ఖూా పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 27 ఈ-చలాన్లు విధించి రూ.32,545/- జరిమానా విధించారు. వీటిలో డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించిన 4 కేసులు, ట్రిపుల్ రైడింగ్‌కు సంబంధించి 23 కేసులు ఉన్నాయి. అదనంగా మద్యం సేవించి వాహనం నడిపిన 2 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ, పోలీసులు చలాన్లు విధించడం కేవలం జరిమానా విధించడానికే కాదు.. మీ భద్రత కోసమే. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా మీరు మీ ప్రాణాలతో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారు. ముఖ్యంగా యువత ఒక్క క్షణం నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వారి జీవితాలను మాత్రమే కాకుండా, వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యుల జీవితాలను కూడా అంధకారం లోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు. మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబ సభ్యులు మీరు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ఎదురు చూస్తుంటారు. కాబట్టి వారి గురించి ఆలోచించి బాధ్యతాయుతంగా వాహనాలు నడపండి. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించవద్దు, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దు, మద్యం సేవించి వాహనం నడపవద్దు అని అన్నారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# తిరుచానూరులో ఘనంగా డిజిటల్ భగవద్గీత ప్రదర్శన

-13 ఏళ్ల సుదీర్ఘ శ్రమతో రూపొందించిన డిజిటల్ గీతకు విశేష స్పందన

-భక్తిశ్రద్ధల మధ్య సామూహిక శ్లోకాల పారాయణం.. పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

శ్రీ పద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరులో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ సంస్థ డిజిటల్ భగవద్గీత ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుచానూరు హైందవ సేవకులుగా గుర్తించి, బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు,శ్రీ విజయ గణపతి ఆలయ ధర్మకర్త ఎం. పుష్పారెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆధ్వర్యంలో సుమారు 13 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా శ్రమించి రూపొందించిన డిజిటల్ భగవద్గీతను ఈ సందర్భంగా ఆవిష్కరించి, ప్రత్యేకంగా ప్రదర్శించారు. భగవద్గీతలోని అపారమైన జ్ఞానం, శ్రీకృష్ణ పరమాత్మ బోధనలు, శ్లోకాల ప్రాధాన్యతను ఆధునిక సాంకేతికత ద్వారా ప్రజలకు మరింత చేరువ చేయాలనే మహత్తర ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, సామాజిక సేవా ప్రతి



నిధులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులు ఇరువురు సనాతన ధర్మ మార్గంలో ,చేస్తున్న సేవలను కొనియాడారు.అనంతరం ఘన సన్మానం చేసి భగవద్గీత ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్.పీ. పి.సి. స్వామి, విశాఖపట్నం నుంచి రామ్‌జీ, ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మునిరామ్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎం. పుష్పారెడ్డి, తిరుపతి టీడీపీ సీనియర్ నాయకులు, డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శివి. జగన్నాథం, బిజెపి నాయకులు విజయ్ కుమార్,ప్రసాద్,ఆర్. ఎస్ ఎస్ (డిల్లీ) శ్రీనివాసులు,రిటైర్డ్ డీఎస్పీ, టిటిడి విజిలెన్స్ అధికారి బాలిరెడ్డి, జర్నలిస్టులు సుబ్బరాయుడు ,హరి కృష్ణ , విమల అద్వైత్ నగర్ వాసులు వేదం చంద్రశేఖర్, ఆనంద్ రెడ్డి,రాజ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

గీతా బోధనలు.. నేటి సమాజానికి జీవన మార్గదర్శనం.


ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ భగవద్గీత ఒక ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదని, ప్రతి మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే మహోన్నత జీవన మార్గదర్శి అని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో ఎదురవుతున్న ఒత్తిళ్లు, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు గీతా బోధనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలు, కర్తవ్యనిష్ఠ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో భగవద్గీత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన జ్ఞానం యుద్ధభూమికే పరిమితం కాకుండా యావత్ మానవాళికి శాశ్వత జీవన సందేశంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాల సామూహిక పారాయణం భక్తి, ఆధ్యాత్మికత, జ్ఞాన సందేశాల మధ్య నిర్వహించారు. భక్తుల సామూహిక పారాయణంతో తిరుచానూరు స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలోని ఎస్.వి.పి కళ్యాణమండపం ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.డిజిటల్ రూపంలో భగవద్గీతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమైన ప్రయత్నమని పలువురు ప్రశంసించారు. భగవద్గీతలోని అమూల్యమైన జ్ఞానాన్ని ప్రతి కుటుంబానికి, ముఖ్యంగా యువతకు చేరువ చేయడం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక, నైతిక విలువలను మరింత బలోపేతం చేయడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# పేదలకు వరం.. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకం

-చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో అమలవుతున్న ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకం దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు పెద్ద భరోసాగా నిలుస్తోందని, ఇది నిరుపేదలపాలిటీ వరమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. సోమవారం చిత్తూరులోని పి వి కే ఎన్. డిగ్రీ కళాశాలలో ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ చెకప్ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ లక్ష్యం ఒక్కటే – దేశంలో ఏ ఒక్క పేద కూడా మందుల ఖర్చు భరించలేక ఇబ్బంది పడకూడదనీ,ఈ పథకం ద్వారా రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 18,646 కి పైగా జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. రాబోయే ఏడాదిలో వీటిని 25,000 కు పెంచనున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యాన్ని.. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. బయట మార్కెట్లో రూ.100 ఉన్న బ్రాండెడ్ మందు,



మన జన ఔషధి కేంద్రంలో రూ.10 నుండి రూ.50 కే లభిస్తుంది. అంటే 50% నుండి 90% వరకు తక్కువ ధర. తక్కువ ధర అంటే తక్కువ నాణ్యత అనే అపోహను తొలగించిన కేంద్ర ప్రభుత్వం, అన్ని మందులను కంపెనీల నుండి తీసుకొని, ప్రభుత్వ ల్యాబ్ లలో పరీక్షించిన తర్వాతే ప్రజలకు అందిస్తోంది. గ్రామీణ, పట్టణ మహిళల కోసం కేవలం రూ. 1 కే 'సువిధ' శానిటరీ న్యాప్‌కిన్ లు అందిస్తోంది. నిరుద్యోగ ఫార్మసిస్టులు, మహిళలు, దివ్యాంగులు, యువత సొంతంగా జన ఔషధి కేంద్రం పెట్టుకుంటే ప్రభుత్వం రూ.2 లక్షల వరకు ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తోంది. ఇది ఉపాధి కల్పనతో పాటు సేవ కూడా. మన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జన ఔషధి కేంద్రాలను మరింత విస్తరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బ్రాండెడ్ మందులకు బదులు జనరిక్ మందులను వినియోగించి డబ్బు ఆదా చేసుకోవాలని సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. అనంతరం ఆయన,చూడా చైర్ పర్సన్ కఠారి హేమలత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా కార్యక్రమ నిర్వహణతో కలిసి హెల్త్ చెకప్ స్టాల్స్ ను పరిశీలించారు.

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్ ఎం.జయకృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సోమవారం ఉదయం తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, భోజన పంపిణీ విధానాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వంటశాలలోని పాత్రలు, ఆహార పదార్థాల నిల్వ, సిబ్బంది పాటిస్తున్న పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులు, సిబ్బందికి సూచించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, వంటశాలలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ నిర్వాహకులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్న క్యాంటీన్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 'శ్రావణ సహకార డిపాజిట్ ' పథకాన్ని సద్వినియోగం చేసుకోండి - డిపాజిట్లపై 8.30 శాతం వడ్డీ

- 456 రోజుల ప్రత్యేక డిపాజిట్ పథకం.

- సూపర్ సీనియర్ సిటిజన్లకు భారీ వడ్డీ

- కాణిపాకం సహకార బ్యాంకు మేనేజర్ సుధీర వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 'శ్రావణ సహకార డిపాజిట్ పథకం' ను ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ప్రజలకు ఆకర్షణీయమైన వడ్డీతో పాటు సురక్షితమైన పెట్టుబడి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు సహకార కేంద్ర బ్యాంక్ కాణిపాకం బ్రాంచ్ మేనేజర్ సుధీర తెలిపారు. ఈ మేరకు ఆమె తన కార్యాలయంలో సోమవారంవిలేకరులతో మాట్లాడారు. 456 రోజుల కాలపరిమితితో రూపొందించిన ఈ ప్రత్యేక శ్రావణ సహకార డిపాజిట్ పథకం ఈ ఏడాది సెప్టెంబర్ 30 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ డిపాజిట్ లో సాధారణ ఖాతాదారులకు 7.60 శాతం, 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు 8.20 శాతం, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.30 శాతం వార్షిక వడ్డీ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై నెలవారీ లేదా త్రైమాసిక వడ్డీ పొందే అవకాశం ఉండటంతో పాటు, బ్యాంకు నిబంధనలకు లోబడి డిపాజిట్‌పై రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. ముందస్తు ఉపసంహరణ, తదితర సదుపాయాలు సాధారణ డిపాజిట్ నిబంధనలకు లోబడి ఉంటాయని స్పష్టం చేశారు. శ్రావణ మాసంలో పొదుపుకు శ్రీకారం చుట్టి కుటుంబ ఆర్థిక భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని సూచించారు. కష్టార్జిత సొమ్ముకు భద్రతతో పాటు ఆకర్షణీయమైన రాబడి పొందేందుకు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిసిబీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, డిసిసిబి సీఈఓ శంకర్ బాబు, అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడుస్తున్న ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సుధీర పిలుపునిచ్చారు.

## వేధింపులు ఎదురైతే మౌనం వద్దు.. వెంటనే స్పందించండి- గాజులమండ్యం సీఐ మంజునాథ్‌రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు విద్యార్థినులకు సీఐ సూచనలు ఇచ్చారు. సైబర్ నేరాలు, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని




గాజులమండ్యం సీఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. రేణిగుంట మండలంలోని వీఆర్‌బీఆర్ కళాశాలలో గాజులమండ్యం పోలీసుల ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐ హరీష్ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. మహిళలు, విద్యార్థినులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీఐ సూచించారు. అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని తెలిపారు. ఆపద సమయంలో వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ హరీష్ సూచించారు. అత్యవసర సహాయం కోసం 100కు ఫోన్ చేయడంతో పాటు దిశ యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ఏచూరి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పేదల పక్షపాతి సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం




ఏచూరి అని ఆ పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని రక్షించడంలో నిరంతరం ఎర్ర సైనికుడిలా పోరాడారని కొనియాడారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఏచూరి అడుగుజాడల్లో నడుస్తామంటూ నినాదాలు చేశారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన, పీడిత వర్గాల గళాన్ని పెద్దల సభలో బలంగా వినిపించిన నాయకుడు ఏచూరి అని కొనియాడారు. భారతదేశ లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి నిరంతరం కృషి చేశారన్నారు. అందుకు ఆయన జీవితమే నిదర్శనమని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం, సహ చట్టం తేవడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని ప్రగతిశీల శక్తులను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారని కితాబిచ్చారు. ఆయన చూపిన విలువల రాజకీయాల అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, నాయకులు పెనగడం గురవయ్య, రమణయ్య, ధనంజయలు, రాధమ్మ, కుమార్, వెంకటేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మకొత్తూరు ప్రజల తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి: దండి నరేంద్ర

**- తాగునీరు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు -ప్రజలు ఏళ్ల తరబడి నీటి కోసం ఇబ్బందులు పడటం ఆమోదయోగ్యం కాదు**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్ పజల విజ్ఞప్తి మేరకు శ్రీ కాళహస్తి మండలం లోని కమ్మ కొత్తూరు హరిజనవాడను సందర్శించి, గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రస్తుతం ప్రజలు తమ నివాసాలకు దూరంగా ఉన్న ఆర్వో ప్లాంట్‌కు మండుటెండలు, వర్షాలు, అనుకూలం కాని సమయాల్లో కూడా వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉంది. అంతేకాకుండా ఆర్వో నీటిలో మినరల్స్‌ను సరైన ప్రమాణాల్లో కలపకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్న ప్రజల ఆందోళనను వెంటనే పరిష్కరించాలి.



**నీటిలో మినరల్స్‌ను సరైన ప్రమాణాల్లో కలపకపోవడం వల్ల తలెత్తే ప్రధాన ఆరోగ్య సమస్యలు:**

ఖనిజాల లోపం

ఎలక్ట్రోలైట్ అసమతుల్యత

జీర్ణ సంబంధిత సమస్యలు

ఎముకల ఆరోగ్యంపై ప్రభావం

కండరాల బలహీనత, కిడ్నీలపై అదనపు భారం

**సోడియం/ఖనిజాల అధిక స్థాయిల వల్ల ఆరోగ్య సమస్యలు**

నీటి నాణ్యత తగ్గడం వల్ల సూక్ష్మజీవుల కలుషిత ప్రమాదం

**ఎన్డీఏ ప్రభుత్వానికి నా ప్రధాన సూచనలు, మనవి**

కమ్మ కొత్తూరు హరిజనవాడలో కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి. కమ్మ కొత్తూరు హరిజనవాడలో గంటకు 1,000 లీటర్ల సామర్థ్యంతో కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి, కాంక్రీట్ షెడ్‌తో రక్షణ కల్పించాలి. దీని ద్వారా హరిజనవాడ, అరుంధతివాడ, పెనుబాక తదితర ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

**ఆర్వో ప్లాంట్ నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి**

ప్రతి ఆర్వో కేంద్రం నుంచి ముగ్గురికి నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మినరల్స్ సరైన మోతాదులో కలపడం, నీటి నాణ్యత పరీక్ష, ప్లాంట్ నిర్వహణపై అవగాహన కల్పించాలి. ఈ శిక్షణను రాష్ట్రంలోని అన్ని ఆర్వో ప్లాంట్ ఆపరేటర్లకు విస్తరించాలి. తాగునీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించప్లాంట్ నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి ప్రతి ఆర్వో కేంద్రం నుంచి ముగ్గురికి నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మినరల్స్ సరైన మోతాదులో కలపడం, నీటి నాణ్యత పరీక్ష, ప్లాంట్ నిర్వహణపై అవగాహన కల్పించాలి. ఈ శిక్షణను రాష్ట్రంలోని అన్ని ఆర్వో ప్లాంట్ ఆపరేటర్లకు విస్తరించాలి. తాగునీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి.సుమారు 800 మంది ప్రజలకు సంబంధించిన ఈ దీర్ఘకాలిక తాగునీటి సమస్యను అత్యవసర ప్రాధాన్యతతో పరిష్కరించాలి. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. ఈ సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి.

# చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

**మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులను, అత్యాచారాలను అరికట్టాలి - పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే డీలిమిటేషన్ బిల్లుతో ముడిపెట్టకుండా మహిళలకు 33% రిజర్వేషన్లు ఆమోదిస్తూ చేసిన చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కోశాధికారి రాఖ రజియా డిమాండ్ చేశారు.సోమవారం నాడు సైదాపురంలోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) నెల్లూరు జిల్లా ప్రథమ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన రజియా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా ఆచరణలో మహిళలను రక్షించడం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా పనిచేస్తుందని, సామాన్య ప్రజల గోడు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రైల్వేలు, ఎల్ఐసి, బ్యాంకులు, ఓడరేవులు, రోడ్లు, విమానాశ్రయాలు, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణకు పూను కుంటుందని, ఈ ప్రైవేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా పోవడంతో పాటు రిజర్వేషన్లకు శఠగోపం పెడుతుందని విమర్శించారు. మహిళల అభివృద్ధి కోసం మాట్లాడే మోదీ సర్కార్ 2022లోనే చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నేడు డిలిమిటేషన్ బిల్లుతో ముడిపెట్టి మహిళా రిజర్వేషన్లు అమలు చేయకుండా







మోకాలడ్డుతుందని విమర్శించారు. తక్షణమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవన అస్తవ్యస్తంగా మారుతుందని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని విమర్శించారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు ప్రతినెలా 1500 చొప్పున ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో కుటుంబ నియంత్రణ గురించి బాకాలూదిన చంద్రబాబు నేడు ఆర్థిక సమస్యలతో, కుటుంబ భారంతో నెట్టుకొస్తున్న మహిళలను ముగ్గురు, నలుగురు పిల్లల్ని కనండని మాట్లాడటం విడ్డూరంగా ఉందని, మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 30 వేల మంది మహిళల ఆచూకీ లేకుండా పోయిందని, మహిళల అక్రమ రవాణా జరిగిందని మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు నేడు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులు కనపడకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి, డ్రగ్స్ ఏరులై ప్రవహిస్తుందని అన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకూడదని రాజ్యాంగం చెబుతున్నా చంద్రబాబు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మారుస్తుందని దుయ్యబట్టారు. బీచ్ సాక్స్ పేరుతో వైజాగ్, సూర్యలంక(బాపట్ల) బీచ్లలో మద్యం షాపులు పెట్టడానికి ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను నియంత్రించాలని, మహిళలపై దాడులను అరికట్టాలని రజియా డిమాండ్ చేశారు.

ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య మాట్లాడుతూ మహిళల సమస్యల పట్ల పిఓడబ్ల్యూ నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి స్త్రీని అంగడి సరుకుగా మార్చి వేసిందని అన్నారు. దేశంలో కొనసాగుతున్న అర్థ వలస, అర్థ భూస్వామ్య వ్యవస్థకు, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఎకరా 99 పైసలు చొప్పున లక్షలాది ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు లీజుకు కట్టబడుతుంది తప్ప పేద ప్రజలకు సెంటు భూమి పంచడం లేదని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీలింగ్, మిగులు, బంజరు, పోరంబోకు, ఫారెస్ట్ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దున్నే వానికే భూమికై పీడిత ప్రజానికమంతా భూపోరాటాలకు సిద్ధం కావాలని పోలయ్య పిలుపునిచ్చారు.

ఈ మహాసభకు పిఓడబ్ల్యు జిల్లా కన్వీనర్ బి.మమత అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో పిఓడబ్ల్యు నాయకులు .నాగలక్ష్మి,అరునోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నవకోటి తదితరులు మాట్లాడారు. మహాసభ ప్రారంభానికి ముందు పిఓడబ్ల్యు జెండాను ఎగురావేశారు. మహిళా ఉద్యమంలో అమరులైన వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

పిఓడబ్ల్యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఈ మహాసభలో పిఓడబ్ల్యూ నెల్లూరు జిల్లా అధ్యక్షురాలుగా పి.ఇందిరమ్మ,, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి. మమత, జిల్లా కోశాధికారిగా కె. భవాని, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జి.జయమ్మ, పి.సునీత, డి.లక్ష్మమ్మ, ఎం. రత్నమ్మ తదితరులతో జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. ఈ మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది.

# ముత్యాలపాడు చెరువు పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**కాల్వల ఆక్రమణలు, సహజ నీటి ప్రవాహాల అడ్డంకులు, మట్టి తవ్వకాలపై విచారణ జరపాలి**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు చిల్లకూరు మండలం ముత్యాలపాడు గ్రామ పరిధిలోని సుమారు 1,000 ఎకరాలకు పైగా విస్తరించిన ముత్యాలపాడు చెరువు, దాని ఖీూ, క్యాచ్‌మెంట్ ప్రాంతం, నీరు వచ్చే కాల్వలు మరియు సహజ నీటి ప్రవాహ మార్గాలను పరిరక్షించాలని ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు.ముత్యాలపాడు చెరువు కింద మూడు గ్రామాల రైతులకు సుమారు 1,000 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు స్థానికంగా తెలుస్తోందని, చెరువుకు నీరు వచ్చే ప్రధాన కాల్వలు, ఉపకాల్వలు మరియు సహజ నీటి ప్రవాహ మార్గాలు ఆక్రమణలకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. క్యాచ్‌మెంట్ ప్రాంతంలో పడే నీరు



మినహా ఇతర ప్రాంతాల నుంచి సహజంగా చెరువులోకి రావాల్సిన నీరు అడ్డంకుల కారణంగా చేరడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.అదేవిధంగా చెరువు గర్భంలో సుమారు 100 మీటర్ల మేర భారీగా మట్టి తవ్వకాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఈ తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా, ఎంత మట్టి తవ్వారు, ఎక్కడికి తరలించారు అనే అంశాలపై అధికారులు విచారణ జరపాలని కోరారు.చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, ముఖ్యంగా సన్రైజ్రియాల్టర్స్ తదితర కార్యకలాపాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని, భూముల యాజమాన్య హక్కులు, సర్వే ఎఫ్‌ఎంబి అడంగల్ వన్ బి రికార్డులు, ఎఫ్ టి ఎల్ క్యాచ్‌మెంట్ మరియు ఆయకట్టుతో సంబంధాన్ని నిర్ధారించాలని కోరారు.చెరువు ఏర్పాటైన కాలానికి సంబంధించిన పాత =వజ- వఅబవ, సర్వే మరియు ఇరిగేషన్ రికార్డులను పరిశీలించి, సంబంధిత భూములు అప్పట్లో చెరువు పరిధిలోకి వచ్చాయా లేదా నిర్ధారించిన తర్వాతే చీూజ లేదా ఇతర అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ద్వారా చిలకూరు మండల తహసీల్దార్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే సమగ్ర సంయుక్త విచారణ, సర్వే నిర్వహించి చెరువును పరిరక్షిం చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి కూడా వినతిపత్రం సమర్పించడం జరిగింది. "ము త్యాలపాడు చెరువును కాపాడటం అంటే మూడు గ్రామాల రైతుల భవిష్యత్తును కాపాడటమే. చెరువు, కాల్వలు, సహజ నీటి ప్రవాహ మార్గాలపై ఎలాంటి ఆక్రమణలు లేదా అనధికారిక కార్యకలాపాలు ఉన్నా అధికారులు తక్షణమే గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి" అని పంటా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు ఆరు నెలల శిక్ష

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష మరియు 5వేల రూపాయలు జరిమాన విధించినారు. నెల్లూరు జిల్లా ఎస్పీ శ్రీమతి అజిత వేజెండ్ల ఆదేశాలు, గూడూరు డి.ఎస్.పి మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయిల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ నేరస్తులకు కఠిన శిక్షలు పడే విధంగా నెల్లూరు జిల్లా పోలీసులు సమర్థవంతంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.





కేసు వివరాలు :ఈ కేసులో ముద్దాయి అయిన వింగవాసం జోగేంద్ర ఏ జోగిఏ బొగ్గు ఇంజిన్ రేణిగుంట టౌన్కు చెందిన వాడు, మృతుడు కామేష్ కూడా రేణిగుంట టౌన్కు చెందిన వాడు, మృతుడు కామేష్ రన్నింగ్ ట్రైన్స్ నందు తిరుగుతూ , గూడూర్ రైల్వే స్టేషన్ చుట్టూ ప్రక్కల తిరిగే ఒక బిచ్చగాడు. ముద్దాయి అయిన వింగవాసం జోగేంద్ర మరియు మృతుడు అయిన కామేష అను అతనికి చాలా కాలం నుండి మనస్పర్థలు ఉండినవి, గతంలో కూడా వీరివురి మధ్య కొట్లాట జరినది, ఆ క్రమం లోనే తేది:21.03.2023 న గూడూరు రైల్వే స్టేషన్ కి దక్షిణం వైపున ఉన్న ఆఫీసు వద్ద ముద్దాయి అయిన వింగవాసం జోగేంద్ర పడుకొని ఉండగా, మృతుడు కామేష్ అక్కడికి వచ్చి ముద్దాయితో గొడవ పడినట్లు, ఆ గోడవలో ముద్దాయి, మృతుడు కామేష్ ని చిన్న రాయితో తల పై కొట్టినట్లు, గొడవ అయిన తర్వాత మృతుడు కామేష్ అక్కడే పడుకొని ఉండగా ముద్దాయి అక్కడికి వచ్చి అంతకు ముందు జరిగిన గొడవ మనసులో పెట్టుకొని పడుకొని ఉన్న కామేష్ ను పక్కనే ఉన్న సిమెంట్ కాంక్రీట్ దిమ్మె తో కామేష్ తల పై రెండు సార్లు కొట్టిగా, మృతుడు కామేష్ మెదడు బయటకు వచ్చి అక్కడికక్కడే చనిపోయినాడు. సదరు కేసులో గూడూరు ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ముద్దాయికి పై



సెక్షన్ మేరకు జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయలు జరిమాన విధించినారు. సదరు జరిమాన కట్టని యెడల అదనంగా 3 నెలల జైలు శిక్ష. కేసును సమర్థవంతంగా విచారించి దోషులకు శిక్ష పడేలాగా వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన కొత్తపల్లి వసంత కుమార్ గారు, సాక్షులను సరైన సమయంలో కోర్టు నందు హాజరు పరిచి కేసును పర్యవేక్షించిన గూడూరు వన్ టౌన్ సిఐ కె.శేఖర్ బాబు గారు, అప్పటి గూడూరు వన్ టౌన్ సీఐ మరియు కేసును దర్యాప్తు చేసిన సీఐ హజరత్ బాబు మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్ అయిన మల్లికార్జున, మరియు కోర్టు హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యేశ్వర రావు గార్లని నెల్లూరు జిల్లా ఎస్పీ అయిన శ్రీమతి అజిత వేజెండ్ల అభినందించినారు.

## సర్ పై సమీక్షించిన జిల్లా ఎన్నికల అబ్జర్వర్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రేఖా రాణి అధికారులతో సమావేశం నిర్వహించారు డివిజన్ లో జరిగిన గురించి చర్చించారు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు గూడూరు



పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం కు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రేఖ రాణి విచ్చేశారు ఆర్డిఓ అరుణకుమారి ఆమెకు స్వాగతం పలికారు అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జనాభా లెక్కలతో పోలిస్తే 95% అప్లికేషన్లు వచ్చినట్లు చెప్పారు.. నేటి సాయంత్రం ఐదు గంటలకు సర్ ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు...మిగిలిన అప్లికేషన్లు అక్టోబర్ నుంచి జనవరి వరకు మరోసారి పరిశీలించేందుకు ఎన్నికల సంఘం గడువు ఇస్తుందని గుర్తు చేశారు. అధికారులు సర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు... ఈ సమావేశంలో ఆర్డిఓ అరుణకుమారి ,తాసిల్దార్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఎంపీడీవో మధుసూదన్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి శ్రేణులపై అక్రమ కేసులు ఆపండి- ఉన్నం వాసు దేవ నాయుడు





ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలంలోని వైయస్సార్సీపి శ్రేణులపై పోలీసులు అక్రమ బైండోవర్ కేసులు పెడుతున్నారని వాటిని వెంటనే ఆపాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూ.... తొట్టంబేడు మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, సానుభూతిపరుల పైన తొట్టంబేడు పోలీసులు, 2 టౌన్ పోలీసులు అనవసరంగా అక్రమ కేసులు పెడుతూ మండలంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులను, అభిమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పంచాయతీ ఎలక్షన్స్ షెడ్యూల్ ప్రకటించక ముందే హడావిడి చేసి మా కార్యకర్తలను భయపెడుతున్నారని తెలిపారు. ఉదాహరణకు ఈనెల 28 వ తేదీ శుక్రవారం లింగమ నాయుడు పల్లి పంచాయతీ కురవకనేరి గ్రామంలో శ్రీరామ మందిరం కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని యువకులు మైక్ సెట్ ఏర్పాటు చేసుకొని భజన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా యువకుల పైన, కార్యనిర్వాహకుల పైన బైండవర్ కేసులు పెడుతున్నామని, గ్రామస్తులందరినీ పోలీస్ స్టేషన్కు రమ్మని తొట్టంబేడు పోలీసులు అందరికీ ఫోన్లు చేశారని, అదేవిధంగా జ్ఞానమ్మ కండ్రిగ పంచాయతీ, జ్ఞానమ్మ కండ్రిగ గ్రామంలో 10 సంవత్సరాల లోపు ఇద్దరూ మైనర్ బాలురలు గొడవ పడుతుండగా కొత్త కండ్రిగ గ్రామ కాపరస్తుడు రమణారెడ్డి అనే వ్యక్తి నా మనవడిని కొడతావా అని జ్ఞానమ్మ కండ్రిగలోని 10 సంవత్సరాల మైనర్ బాలుడును విచక్షణారహితంగా కొట్టడం జరిగింది. ఆ అబ్బాయిని అనవసరంగా ఎందుకు కొట్టారు అని రమణారెడ్డిని గ్రామస్తులు ప్రశ్నించగా అడిగిన వారందరినీ కొట్టి వారిపైనే టూ టౌన్ పోలీస్ స్టేషన్లో అక్రమ కేసులు పెట్టించారని, రానున్న పంచాయతీ ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకుని మా వైయస్సార్సీపి కార్యకర్తలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వెంటనే ఈ అక్రమ కేసులు ఆపాలని లేకపోతే స్టేషన్ వద్దకు వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ కు వినత పత్రం అందించి మా పార్టీ కార్యకర్తల పైన ఇటువంటి అక్రమ కేసులు బనాయించకుండా వెంటనే ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మాజీ మండలాధ్యక్షులు కోవి చంద్రయ్య నాయుడు, తొట్టంబేడు మండల వైయస్సార్సీపి అధ్యక్షులు డాక్టర్ కోగిలి సుబ్రహ్మణ్యం, చింతా రాజేంద్ర, జె. శ్రీరాములు రెడ్డి, పి. గిరిధర్ రెడ్డి, ఎం. అల్లెయ్య, టి. మురళి మరియు మండల వైయస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

వధూవరుల కుటుంబాల ఆహ్వానం మేరకు వివిధ ప్రాంతాల్లో జరిగిన వివాహ, రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాను.







కుమున -యోగేష్ వివాహం రామానుజపల్లి

వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఇరు కుటుంబాలకు చెందిన వధూవరులు ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు.

నాగఝాన్సీ -వినోద్ వివాహం । శ్రీకాళహస్తి

వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన వధూవరులు ప్రస్తుతం హైదరాబాద్,ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు.

యామిని – కృష్ణ సాయి వివాహం । వెంకటగిరి

వరుడు డివిపాలెం, గూడూరు కు చెందినవారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వరుడు ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నారు.

చెంచు జాహ్నవి – మధుసూదన్ రిసెప్షన్ । ఎర్రగుడిపాడు

వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన వధూవరులు ఇద్దరూ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతన దంపతుల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యాను.నూతన దంపతుల వైవాహిక జీవితం ప్రేమ, అన్యోన్యత, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను.

## మల్లె తోటలను పరిశీలించిన ఉద్యానవన అధికారిణి యన్.సునీత.

**నేరేడు మొగ్గ తెగులు, త్రిప్స్ నివారణకు రైతులకు సూచనలు**

ప్రజాభూమి ప్రతినిధి గూడూరు , కోట మండలం కేశవరం గ్రామంలోని మల్లె తోటలను ఉద్యానవన అధికారి 31.08.2026న క్షేత్రస్థాయిలో సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లె పంటలో నేరేడు మొగ్గ తెగులు మరియు త్రిప్స్ ఉధృతిను పరిశీలించి, వాటి నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. క్షేత్ర పరిశీలనలో మల్లె మొగ్గలకు నష్టం కలుగుతున్నట్లు, నేరేడు మొగ్గ తెగులు, త్రిప్స్ కారణంగా లేత మొగ్గలు మరియు పూలకు నష్టం వాటిల్లుతున్నట్లు అధికారి గుర్తించారు. దీని వల్ల పూల నాణ్యత తగ్గి రైతులకు ఆర్థిక నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు.



పురుగు నివారణ చర్యలు :నేరేడు మొగ్గ తెగులు మరియు త్రిప్స్ నియంత్రణలో భాగంగా రైతులు స్పినోసాడ్ 4.5 మి.లీ.ను 15 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు...అదేవిధంగా, మొదటి పిచికారీ చేసిన వారం రోజుల అనంతరం వేపనూనె 3 మి.లీ.ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కూడా రైతులకు సూచించారు. పురుగు ఉధృతి అధికంగా వుంటే ఎమామెక్టిన్ బెంజోయేట్ 6 గ్రాములను 15 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పిచికారీ సమయంలో మందు ద్రావణం మల్లె మొగ్గలు, లేత కొమ్మలు మరియు త్రిప్స్ ఆశించిన ప్రాంతాలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని అధికారి సూచించారు. పురుగుమందులను సూచించిన మోతాదులోనే ఉపయోగించాలని, అధిక మోతాదులో వినియోగించరాదని తెలిపారు. అలాగే దెబ్బతిన్న మొగ్గలను ఎప్పటికప్పుడు తొలగించి నాశనం చేయాలని, తోటలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. పురుగు ఉధృతిని క్రమం తప్పకుండా గమనిస్తూ, అవసరమైనప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పురుగుమందుల పిచికారీ సమయంలో లేబుల్ సూచనలు, భద్రతా జాగ్రత్తలు, పంట కోతకు ముందు పాటించాల్సిన వ్యవధి తప్పనిసరిగా పాటించాలని ఉద్యానవన అధికారి రైతులకు సూచించారు. మల్లె పంటలో నేరేడు మొగ్గ తెగులు మరియు త్రిప్స్ నష్టాన్ని సకాలంలో గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా పూల నాణ్యతను కాపాడుకోవడంతో పాటు రైతులకు మెరుగైన దిగుబడి, ఆదాయం లభించే అవకాశం ఉందని అధికారి తెలిపారు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.మనోహర్ రైతులు పాల్గొన్నారు..

# జిల్లా స్థాయి తపాలా బిళ్లల ప్రదర్శన తిరుపెక్స్-2026

## ప్రజలు,విద్యార్థులు చిన్నారులు తప్పక సందర్శించాలి:సూపర్ డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసస్ మేజర్ సైదా తన్వీర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ఓతపాలా శాఖ, తిరుపతి డివిజన్ ఆధ్వర్యంలో తిరు పెక్స్--2026" జిల్లా స్థాయి తపాలా బిళ్లల ప్రదర్శనను 2026 సెప్టెంబర్ 2, 3 తేదీలలో తిరుపతిలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్, గొల్లవానిగుంట, ఆయిల్ మిల్ రోడ్ నందు నిర్వహించనున్నట్టు తిరుపతి డివిజన్ సీనియర్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసస్ సైదా తన్వీర్ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తపాలా బిళ్లలు, తపాలా చరిత్ర, ఫిలాటెలీ (తపాలా బిళ్లల సేకరణ)పై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ ప్రదర్శనను సందర్శించి ఫిలాటెలీ ప్రపంచాన్ని పరిచయం చేసుకోవాలని తపాలా శాఖ విజ్ఞప్తి చేస్తోందన్నారు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 2.00 గంటలకు ఫిలాటెలీపై వర్క్షాప్, మధ్యాహ్నం 3.00 గంటలకు లేఖా రచన పోటీ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 3న ఉదయం 11.00 గంటలకు విద్యార్థుల కోసం తపాలా బిళ్లల డిజైన్ పోటీ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరుగుతుంది. ఈ సందర్భంగా తిరుపతి



మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తిరుపెక్స్--2026 ప్రదర్శనను సందర్శించి, విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొని, తపాలా బిళ్లల సేకరణపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు .ప్రదర్శన సందర్భంగా ప్రత్యేక తపాలా కవర్ల విడుదల కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందన్నారు. తిరుపతి డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ మేజర్ సైదా తన్వీర్ ప్రజలు, విద్యార్థులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరు పెక్స్--2026ను విజయవంతం చేయాలని కోరుచున్నారు

## చలపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



కెవిబి పురం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ నంద కుమార్ వారి తమ్ముడు చలపతి ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందారు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట నందు వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబసభ్యులని వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది ఉన్న నేను ఉంటాను అని హామీ ఇచ్చిన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు మున్నా రాయల్, శ్రీకాళహస్తి యూత్ ప్రెసిడెంట్ సూర సురేష్ రాయల్, శ్రీకాళహస్తి మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీడ్, ఉత్తరాజి శరవణ కుమార్, పగడాల రాజు, ఖుదీ పురం మండల ప్రెసిడెంట్ కృష్ణయ్య, చిరంజీవి, హరిబాబు, జాకీర్, మురిలి రెడ్డి, పులి రామచంద్ర, అస్లాం, చింతామణి పాండు, రవి నలుగురి, డేవిడ్, గిరి, రాజేష్, దయాకర్ నాయుడు, వెంకటరత్నం, సురేష్, బాషా, చిర్రి నాగేశ్వర రావు, శీను రెడ్డి, అరుణ్, యాకుబ్, దివ్యకాంత మరియు తదితరులు పాల్గొన్నారు

## 110 సర్వే నెంబర్ లో ఇంటి పట్టాలు మంజూరు చేయండి - ఎస్టీ కాలనీవాసులు

### ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రపురం మండలంమండలంలోని సి రామాపురం రెవెన్యూ లెక్క దాఖలలోని 110 సర్వేనెంబర్ లో నివసించడానికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రామచంద్రాపురం ఎస్టీ కాలనీవాసులు



డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్, డిపిఓ నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి, భూ కబ్జాకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి గిరిధర్ రెడ్డి నుండి మాకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. ఎస్టీ కాలనీ ఆనుకొని 110 సర్వే నెంబర్లు 11.18 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. ఆ భూమిలో అర్హులైన పేదలందరికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా ఇంటి స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఆ భూమిని తిరుపతికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గిరిధర్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎస్టీలు ఆరోపించారు. ఎస్సీ కాలనీ వాసులందరూ ఆ భూమిని కబ్జా నుండి కాపాడామన్నారు. గత కొన్ని రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారి గిరిధర్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నామని, ఆ కోపంతో గిరిధర్ రెడ్డి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అతని నుండి మాకు రక్షణ కల్పించాలని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రపురం పోలీస్ స్టేషన్ లో ఎస్సై భక్తవత్సలం కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై తహశీల్దార్ యు మధుసూదన్ రావును వివరణ కోరగా 110 సర్వే నెంబర్లు 11.18 ఎకరాల భూమి ప్రభుత్వ భూమి, పశువుల మేత బీడు భూమిగా రికార్డులలో నమోదై ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అధికారుల ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## సెప్టెంబర్ 2న ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.... కొట్టే సాయి

### -500 మంది కార్యకర్తలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



సెప్టెంబర్ 2న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి తెలిపారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో చైర్మన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ బైక్ ర్యాలీలో సుమారు 500 మంది కార్యకర్తలతో ఏపీ సీడ్స్ నుండి ప్రారంభమై జనసేన పార్టీ ఆఫీస్ వరకు నిర్వహిస్తున్నాం, యూత్ వింగ్ త్రీ కార్యక్రమాన్ని ప్రారంభించి, రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను పార్టీ కార్యకర్తలకు తెలియజేసే విధంగా ఎల్ఈడి టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలను ఏర్పాటు చేయడం, ఉదయం ఏడు గంటలకు కార్మికులకు అల్పాహార టిఫిన్, ఎనిమిది గంటలకు రాఘవేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం, అదేవిధంగా పట్టణంలో మూడు చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు జయప్రకాష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఆశీస్సులు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల కేంద్రంలోని బజారు వీధికి చెందిన సీనియర్ రిపోర్టర్ వెంకట్ శరత్‌కుమార్, స్వర్ణలక్ష్మి దంపతుల కుమారుడు వెంకట అభిలాష్ కుమార్ వివాహం నవ్య శ్రీలలితతో 16న విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సోమవారం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి శరత్‌కుమార్ నివాసానికి వెళ్లి నూతన దంపతులు వెంకట అభిలాష్‌కుమార్, నవ్య శ్రీలలితలను ఆశీర్వదించారు.నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో సేవ చేస్తున్న వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రైల్వే స్టేషన్‌లో తల్లిదండ్రులు లేని అనాథ బాలుడిని గుర్తించి, తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రోజా రమణి గారు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ శ్రీనివాస్ గారు, పాలియేటివ్ వార్డు ఇన్‌చార్జ్ డాక్టర్ అన్వేష్ గారు మానవతా దృక్పథంతో ప్రతిరోజూ బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, అవసరమైన వైద్యం మరియు సంరక్షణ అందిస్తున్నారు.బాలుడి ఆరోగ్యంతో పాటు, అతని పోషణకు అవసరమైన వస్తువులు కూడా అవసరమని మాకు సమాచారం అందడంతో, ఎం.పీ. చారిటబుల్ ట్రస్ట్ తరఫున అవసరమైన వస్తువులను సమకూర్చడం జరిగింది. ఈ అనాథ బాలుడి పట్ల మానవతా దృక్పథంతో సేవ చేస్తున్న వైద్యులు మరియు సిబ్బందికి ఎం.పీ. చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## 223 మంది ఓటర్లు సర్ విచారణకు హాజరు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ -2026 విచారణకు నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఒరిజినల్ గుర్తింపు దృవ్రత్రాలతో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఏ ఈ ఆర్ ఓ యు మధుసూదన్ రావు తెలిపారు. సోమవారం బిఎల్ఓ ల ద్వారా నోటీసులు అందుకున్న 223 మంది ఓటర్లు ఒరిజినల్ ధృవపత్రాలతో విచారణకు హాజరైనట్లు ఆయన తెలిపారు. మండలంలోని పివిపురంలో ఏ ఈ ఆర్ ఓ లు యు మధుసూదన్ రావు, నెన్నూరు లో తేజోతి , నెత్త కుప్పంలో ఏ ఈ ఆర్ ఓ పులిరాం సింగ్, విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 223 మంది ఓటర్లకు బి ఎల్ వో లు విచారణకు హాజరుకావాలని నోటీసులు అందజేశారు 223 మంది విచారణకు హాజరై ఆధారాలను విచారణ అధికారులకు సమర్పించడంతో పరిశీలించి 223 మందికి ఓటు హక్కును పునరుద్ధరించామని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్వైజర్లు అమృత, తరుణ్, బి ఎల్ వో లు గంగయ్య, మోహన్, గీత, బి ఎల్ ఏ లు ఓటర్లు పాల్గొన్నారు.

## చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు - ఇన్‌స్పెక్టర్ చిన్న పెద్దయ్య

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



చిత్తూరు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ జె.వెంకటనారాయణ ఆధ్వర్యంలో చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చిన్న పెద్దయ్య గారు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు తదితర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా కనీసం 72 గంటల ముందుగా పోలీసులకు సమాచారం అందించి, అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు. అనుమతి లేకుండా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు.30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.ప్రజల శాంతిభద్రతలు, ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మరియు ఇతర సంస్థలు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ గారు విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్ సంఘంరాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి టౌన్

ముదిరాజ్ సంఘంరాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు, వీరిని ముదిరాజ్ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులు రమణయ్య స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు నిర్వహించారు, రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలసి జ్ఞానప్రసూనాంబా సమేత వాయు లింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయ ఆలయ ప్రాంగణంవద్ద వేద పండితులు ముదిరాజ్ సంఘం నాయకులకు వేదపఠనంతో ఆశీర్వాదం ఇవ్వగా, స్వామి అమ్మవాళ్ళ తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ ,మరియు ముదిరాజ్ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి శ్రీకాళహస్తి ఈశ్వరునిదర్శించుకున్నామని, గతంలో తమ ముదిరాజ్ కులస్తులకు శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలిలో సభ్యులుగా అవకాశం ఇచ్చేవారని ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు అవకాశం ఇవ్వలేదని, ఈ పర్యాయమైన తమకు శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలిలో అవకాశం పోవాల్సిందిగా కోరారు ,కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది కానీ, తమకు ఇంతవరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని వెనువెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తమకు ప్రతి నియోజకవర్గంలోనూ ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా పోటీలు చేసేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు ,శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తమ ముదిరాజ్ సంఘం కులస్తులు 25000 మంది ఉన్నారని తమకు ఈ పర్యాయం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో అవకాశం కల్పించవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని మరియు కూటమి ప్రభుత్వాన్ని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేశ్వర్లు ,ధరణి ధనంజయులు, రాజేంద్ర ,మఠం రాజేంద్ర, నాగరాజు, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు

## నంగా భాస్కర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

పట్టణం లో బంగారమ్మ కాలనీకి చెందిన నంగా భాస్కర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు కావున నేడు వారిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పగడాల రాజు,పటాన్ ఫరీద్,ఉత్తరాజీ శరవణ కుమార్,శ్రీవారి సురేష్, పులి రామచంద్ర,ఎల్ఐసి చంద్ర, చింతామణి పాండు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



సెప్టెంబరు 1న ప్రత్యేక కార్యక్రమాలు 202, 203 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించారు. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు సెప్టెంబరు 1న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గురవరాజుపల్లె సచివాలయంలో ఉదయం 9 గంటలకు, కొత్తపాలెం ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమాలు జరుగుతాయి. సంబంధిత ఓటర్లు హాజరై తమ వివరాలను పరిశీలించుకోవాలని ప్రజలకు అధికారులు సూచించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

ప్రజ భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు పట్టణంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీశ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎస్.ఐ. సుబ్బా రెడ్డి కార్మిక శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చిత్తూరు పట్టణము నందు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు పట్టణంలోని షూ షాపులు, స్వీట్ షాపులు, హోటళ్లు, క్లాత్ షాపులు తదితర వ్యాపార సంస్థలను సందర్శించి, బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని నిర్వాహకులకు అవగాహన కల్పించారు. బాలలను పనిలో నియమించకుండా వారి విద్యాభ్యాసానికి, బాల్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. మాట్లాడుతూ, ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, సురక్షితమైన బాల్యం పొందే హక్కు ఉందని తెలిపారు. బాలలను పనిలో పెట్టుకోవడం వల్ల వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. బాల కార్మికులను గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. చైల్డ్ అండ్ అడోలెసెంట్ లేబర్ (ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 1986కు 2016లో చేసిన సవరణల ప్రకారం 14 సంవత్సరాల లోపు బాలలను పనిలో నియమించడం సాధారణంగా నిషేధించబడిందని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిశోరులను ప్రమాదకర వృత్తులు, ప్రక్రియల్లో నియమించడం నిషేధమని అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పోలీస్ శాఖ, కార్మిక శాఖతో పాటు ప్రజలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు కూడా సహకరించాలని ఎస్.ఐ. విజ్ఞప్తి చేశారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మస్తానమ్మ మృతికి సంతాపం.. కుంచం బ్రదర్స్‌ను పరామర్శించిన నేదురుమల్లి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండలం తిరుమల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కనుపాప దినపత్రిక ఎడిటర్, పబ్లిషర్ కె.సి. రమణయ్య, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి కే. దయాకర్‌ల మాతృమూర్తి కే. మస్తానమ్మ శనివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి సోమవారం తిరుమూరుకు వెళ్లారు.మస్తానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుంచం బ్రదర్స్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మస్తానమ్మ మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి వెంట వైకాపా సీఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి, జెడ్పీటీసీ ఆర్. రామకృష్ణ, ఎంపీటీసీ పి. కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాటి రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం చేమూరులో ఎండుతున్న వరి పంటలు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

ఎల్నినో ప్రభావానికి తోడు.. విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వెరసి..తొట్టంబేడు మండలంలోని చేమూరు గ్రామంలో సుమారు వందెకరాల్లో వరి పంటలు నిలువునా ఎండిపోయే పరిస్థితి దాపురించింది. కళ్లెదుటే చేతికందొస్తున్న వరి పంటలు వసివాడిపోతుండడంతో గుండెలు బాదుకోవడం రైతుల వంతవుతోంది. వివరాల్లోకి పోతే.. చేమూరు దళితులు లేట్ ఖరీఫ్ కింద సుమారు వంద ఎకరాల్లో వరి పంటలు వేశారు. ప్రస్తుతం పొట్ట, పక్వ దశలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చియ్యవరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి చేమూరు వెళ్లే ఫీడర్లో గత పది రోజులుగా క్రమం తప్పకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో మోటార్ల కింద సాగవుతున్న పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. నిరంతర బ్రేక్ డౌన్ ల కారణంగా మోటార్లు సైతం కాలిపోయినట్లు రైతులు వాపోతున్నారు. సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలంటూ లైన్ మెన్ కు తెలుపగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు రైతులు ఆరోపించారు. అసలే ఎల్నినో ప్రభావంతో ఉన్న కాస్త నీటి తడులు అవిరైపోతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం పంటల పాలిట శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు నష్టపరిహారం అందజేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై తొట్టంబేడు విద్యుత్ శాఖ ఏఈ బాలాజీని వివరణ కోరగా సోమవారం చేమూరులో పర్యటించడం జరిగిందనీ, మూడు రోజులపాటు రాత్రిళ్ళు సైతం రైతులకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని లైన్ మెన్ ను ఆదేశించినట్లు వివరించారు.

# వినాయక విగ్రహాల ఊరేగింపులో నిబంధనలు పాటించాలి

## --ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు -అడిషనల్ ఎస్పీ మహేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు వినాయక మండపాలకు విగ్రహాల తరలింపు, ఉత్సవాల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ మహేష్ పేర్కొన్నారు. విగ్రహాలను తరలించే సమయంలో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారిపై పాసేజ్ ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లను బ్లాక్ చేయడం, డీజేలు ఏర్పాటు చేసి హంగామా చేయడం, పటాసులు కాల్చడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం గణేశ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ ఎస్పీ మహేష్ గణేశ ఉత్సవాల నిర్వహణ, విగ్రహాల తరలింపు, ట్రాఫిక్ నియంత్రణపై పలు సూచనలు చేశారు. ఆదివారం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. హిందూపురంలో ఆదివారం సాయంత్రం సుమారు 3 నుంచి 3.30 గంటల మధ్య గణేశ విగ్రహాన్ని తయారు చేసిన దుకాణం నుంచి కేవలం వంద మీటర్ల దూరంలోని ప్రాంతానికి తరలించే సమయంలో కొంతమంది నిర్వాహకులు బైక్‌లతో రోడ్డును బ్లాక్ చేశారని తెలిపారు. దీంతో బెంగళూరు నుంచి వస్తున్న కేఎస్ఆర్టీసీ బస్సు ముందుకు వెళ్లే పరిస్థితి లేక రాంగ్ రూట్‌లో వెళ్లాల్సి వచ్చిందన్నారు. అదే సమయంలో సరైన మార్గంలో వేగంగా వస్తున్న ఆటో బస్సును ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో ఆటో డ్రైవర్ సురేష్ మృతి చెందారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గణేశ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అడిషనల్ ఎస్పీ కోరారు. గణేశ విగ్రహాలను రోడ్డుపై తరలించే సమయంలో ఇతర వాహనాలు, అత్యవసర సేవల వాహనాలు వెళ్లేందుకు మార్గం ఉండేలా చూడాలని సూచించారు. భక్తి కార్యక్రమాల పేరుతో రహదారులను పూర్తిగా దిగ్బంధించడం వల్ల అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మూడు అడుగులు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న గణేశ విగ్రహాలను ఇళ్లకు తీసుకెళ్లే సమయంలోగాని, విగ్రహాలను దుకాణాల నుంచి మండపాలకు తరలించే సమయంలో రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడదని స్పష్టం చేశారు. డీజేలు ఏర్పాటు చేసి పెద్ద శబ్దాలతో ఊరేగింపులు నిర్వహించడం, పటాసులు కాల్చడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. విగ్రహాల తయారీదారులు కూడా నిబంధనలను పాటించాలని, రాత్రి 9 గంటల తర్వాతే విగ్రహాల డెలివరీ చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విగ్రహాల తరలింపు సాధ్యమైనంత వరకు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటలలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు విగ్రహాల తయారీ దుకాణాల నిర్వాహకులకు నోటీసులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. హిందూపురం పట్టణంలో రహదారులు ఇరుకుగా ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు పాటించకుండా రోడ్డు దిగ్బంధనం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ మహేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి, నిమ్మకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జి.సి.కిషోర్ కుమార్..

## అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న సచివాలయం నం.41 లో బిఎల్వోల యాక్టివిటీలను పరిశీలించి వివరాలు తెలుసుకుని, పలు సూచనలు చేసిన జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్..

## : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 156 పరిధిలో ఆకస్మికంగా గృహాలను సందర్శించి ఓటర్లతో పలు వివరాలు తెలుసుకుని, బిఎల్వో యాక్టివిటీపై పలు సూచనలు చేసిన జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్..





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026)పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. సోమవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న సచివాయం నం.41 లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026)పై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి బిఎల్వోల యాక్టివిటీలను పరిశీలించి వివరాలు తెలుసుకుని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ లో నోటీసులు జారీ చేసిన తరువాత విచారణకు వచ్చిన వారి సంతకం తీసుకోవాలని, ఇది చాలా ముఖ్యమైనదని సూచించారు. ఈ సందర్భంగా పలు నోటీసులను పరిశీలించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ ప్రేమంత్ కుమార్, బిఎల్వోలు హర్షిత, జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026) క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం సచివాయం నం.1 పరిధిలోని పోలింగ్ స్టేషన్ 156 పరిధిలో ఆకస్మికంగా గృహాలను జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్లతో పలు వివరాలు తెలుసుకుని, ఓటర్ ఐడి కార్డులను తనిఖీ చేసి, బిఎల్వోల యాక్టివిటీలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఈఆర్ఓ కిరణ్మయి, ఎఈఆర్ఓ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, పలువురు బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యసన రహిత యువతతోనే వికసిత్ భారత్

## -డ్రగ్స్, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి -విలువలతో కూడిన విద్యతోనే ఉత్తమ భవిష్యత్

## -ఎస్‌డీజీఎస్‌లో బ్రహ్మకుమారీస్ అవగాహన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యసనాలకు బానిసై యువత తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్, మత్తు పానీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ క్రమశిక్షణ, వినయం, విధేయత, నైతిక విలువలను అలవర్చుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ దిశగా ఒక ముందడుగుగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమంలో భాగంగా సోమవారం హిందూపురంలోని ఎస్‌డీజీఎస్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డీజీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్రకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు బీకే శేఖర్, బీకే రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు ఈశ్వర్, బీసీ గోవింద్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి. రాజన్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, యువత దురలవాట్లకు ఆకర్షితులవుతున్న పరిస్థితుల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవితం, మంచి నాయకత్వ లక్షణాలు కావాలంటే వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు క్రమశిక్షణ, వినయం, విధేయత వంటి సుగుణాలను అలవర్చుకోవాలన్నారు. యువత, మహిళా సాధికారత, కుటుంబ విలువలు, ఆరోగ్య అవగాహన, ఒత్తిడి లేని జీవన విధానం, సామాజిక సామరస్యం కోసం బ్రహ్మకుమారీస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రేమ, కరుణ, సేవా భావంతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి మనుషులను గౌరవించే గుణాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నంత పెద్ద సంఖ్యలో యువత మరే దేశంలోనూ లేదన్నారు. యువత ఆరోగ్యంగా, ఆలోచనా శక్తితో ఉంటే దేశాభివృద్ధికి మరింతగా దోహదపడగలరన్నారు. ప్రస్తుత కాలంలో ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు విస్తరిస్తున్నప్పటికీ వాటిని సృష్టించింది మనిషేనని, ఎన్ని ఏఐలు వచ్చినా మానవ మేధస్సే గొప్పదని విద్యార్థులకు వివరించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు వ్యసన విముక్తిపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరువు కష్టాన్ని తుడిచేసిన సిబిఎన్ కార్యదక్షత! -మిన్నల్ రవి,డా.యం.ఉమేష్ రావు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

తీవ్రమైన వర్షాభావం వల్ల దశాబ్దాలుగా కరువును ఎదుర్కొంటున్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం చుట్టుపక్కల ఉన్న లక్షలాది ప్రజల యొక్క కరువు కష్టాలను సిబిఎన్ కార్యదక్షత తుడిచేసిందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత 1996 వ సంవత్సరంలో, తన స్వహస్తాలతో శంఖుస్థాపన చేసి, సరిగ్గా మూడు దశాబ్దాల తరువాత పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంబిస్తున్న సియం చంద్రబాబు నాయుడు కార్యదక్షత, అంకితభావం మరియు దూరదృష్టి కలిగిన దార్శనికత మనందరికీ ఆచరణీయమైనది అని కొనియాడారు. సుమారు పది వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి, సుమారు 53 టియంసిల నీటిని నిల్వ చేసుకునేలా నిర్మాణం పూర్తయిన వెలిగొండ ప్రాజెక్టు ఒక అద్భుతం అని,ఎన్నో అవాంతరాలను దాటుకుంటూ, వ్యయ ప్రయాసలకు ఎక్కడా కుంగిపోకుండా,తమ పనితీరును చేతలలో చూపిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు. గంటల వ్యవధిలో సుమారు 768 కోట్ల రూపాయల పరిహారం పంపిణీ చేసి, ముప్పై వేలకు పైగా భూమిని సేకరించి నిర్మించిన వెలిగొండ ప్రాజెక్టు ద్వారా 4,47, 300 ఎకరాలకు సాగునీరు, ముప్పై గ్రామాలలోని 23 లక్షల మంది ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం కల్పిస్తుండటం గొప్ప విషయం అని కొనియాడారు. తన పాలనాకాలంలో తట్ట మట్టి కూడా ఎత్తి పోయని జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన వెలిగొండ ప్రాజెక్టు లోని 18.8 కిలోమీటర్ల జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులను రికార్డు సమయంలో పూర్తి చేయడంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చూపిన పట్టుదలకు జనం జేజేలు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి. నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు పూల శేఖర్,శంకరయ్య, గంగనపల్లి రమేష్,సులేమాన్,తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు బీమాల చంద్రబాబు,బిజెపి నాయకుడు గోపీ తదితరులు పాల్గొన్నారు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల గుంత బజార్ సమీపంలోని పురాతన శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారం పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పంచామృత, భస్మాభిషేకాలు, సహస్రనామార్చన తదితర పూజలు చేశారు. స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## తక్కల్లపల్లిలో యువతి ఆత్మహత్య.



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన వాసవి(16) కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేదని ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తక్కల్లపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, అనంతమ్మల కుమార్తె వాసవి రెండు రోజుల క్రితం గడ్డికి పిచికారి చేయు మందును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను మెరుగైన వైద్యం కోసంఅనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేంద్రబాబు తెలిపారు.

# బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాని లోకాలకు...

## -దొడ్డబళ్లాపురంలో రైలు ఢీకొని ముగ్గురు మృతి

## -హిందూపురంలో విషాదఛాయలు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

బంధువుల ఇంటికి వెళ్లి ఆనందంగా గడిపి తిరిగి స్వస్థలానికి వస్తున్న సమయంలో మృత్యువు వెంటాడింది. రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొనడంతో హిందూపురానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. కర్ణాటకలోని దొడ్డబళ్లాపురం రైల్వే స్టేషన్‌లో సోమవారం చోటుచేసుకున్న ఈ విషాద ఘటన హిందూపురంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణానికి చెందిన ఇర్ఫాన్ (46), రుకయ్యా (13), రాకియా (8) దొడ్డబళ్లాపురంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం సెలవు కావడంతో అక్కడికి వెళ్లిన వారు సోమవారం తిరిగి హిందూపురానికి వస్తున్న క్రమంలో రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొన్నట్లు సమాచారం. ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న దొడ్డబళ్లాపురం పోలీసులు, రైల్వే అధికారులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

కుటుంబ సభ్యుల్లో విషాదం –ఒకే ఘటనలో హిందూపురానికి చెందిన ముగ్గురు మృతి చెందారన్న సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్నారులు రుకయ్యా, రాకియా మృతి చెందడంతో విషాదం మరింత విషణ్ణంగా మారింది. బంధువుల ఇంటికి వెళ్లి క్షేమంగా తిరిగి వస్తారని ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు వారి మృతి వార్త కన్నీరు మిగిల్చింది. ఈ ఘటనతో హిందూపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నూతన గృహప్రవేశ పూజాలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు 786 రఫీ



ప్రజభూమి ప్రతినిధి (నాయుడుపేట)

తిరుపతి జిల్లా నాయుడుపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గుడ్లూరు ప్రభాకర్ నాయుడు నూతనంగా ఓ ఇంటిని కొత్తగా నిర్మించుకోవడం జరిగింది. సోమవారం గుడ్లూరు ప్రభాకర్ నాయుడు నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ కార్యక్రమానికి నాయుడుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు 786 రఫీ,ముఖ్య అతిథులుగా పాల్గొని గుడ్లూరు ప్రభాకర్ వారి దంపతుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్,పార్టీ సీనియర్ యువ నాయకులు గాలి రాజేష్ నాయుడు,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో సంకట హర చతుర్థి పూజలు

## - విఘ్నేశ్వరుడికి పంచామృతాభిషేకం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సంకట హర చతుర్థి పూజలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఆలయంలో వెలసిన విఘ్నేశ్వరుడికి పంచామృతాభిషేకం, నివేదన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంకట హర చతుర్థి కథలను చదివారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు భాగ్యలక్ష్మి, మాధవి, నిర్మల, సునీత, హేమ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక కార్యక్రమాల్లో సుబ్రమణ్యేశ్వరి సేవలు ప్రశంసనీయం:రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్

ప్రజాభూమి, అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు అడిషనల్ డైరెక్టర్‌గా సుబ్రమణ్యేశ్వరి అందిశీచిన సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు కొనియాడారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలో పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ (జీఈ), మెలియోయిడోసిస్ వంటి వ్యాధుల నియంత్రణకు సుబ్రమణ్యేశ్వరి తీవ్రశీగా కృషి చేశారని పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగా విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయశీలో సోమవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చక్రధర్ బాబు మాట్లాడుతూ..మహిళలు ఉద్యోగ రంగంలో రాణించేందుకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ సుబ్రమణ్యేశ్వరి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. ఉద్యోగ పదవీ విరమణ ఉద్యోగ జీవితంలో సహజమైన ప్రక్రియ అయినప్పటికీ, సుబ్రమణ్యేశ్వరి సేవలను, సాన్నిహిత్యాన్ని డిపార్ట్‌మెంట్ తప్పక మిస్ అవుతుందని సహచర అధికారులు పేర్కొంటూ, ఆమెకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాధుల నియంత్రణలో కంటైన్‌మెంట్, సర్వైలెన్స్, సమర్థవంతమైన చికిత్సా విధానాలు కీలకమని, ప్రజలు కూడా స్వీయ సంరక్షణతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో సహకరిశీచిన అందరికీ సుబ్రమణ్యేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పద్మావతి, ఇతర రాష్ట్ర హెల్త్ డిపార్ట్మెంట్ ఉన్నతస్థాయి అధికారులు విజయలక్ష్మి, డి.ప్రకాష్ రావు, బీవీ రావు, అర్జునరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బందరు అభివృద్ధికి 30 ఏళ్ల విజన్ డాక్యుమెంట్ సిద్ధం: మంత్రి కొల్లు రవీంద్ర

**విద్య, ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దుతాం**

**చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి వెలిగొండ ప్రాజెక్టే ప్రత్యక్ష నిదర్శనం**

**మచిలీపట్నంలోని ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో కూటమి జెండా ఎగరేయాలి**

**ప్రతి సమస్య పరిష్కారానికి నిరంతరం గ్రీవెన్స్ నిర్వహణ**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నియోజకవర్గ రాబోయే 30 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమగ్రమైన విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజల సమస్యలన్నింటినీ క్రమపద్ధతిలో పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో 29 వినతులు రాగా, అందులో 21 సమస్యలను తక్షణమే పరిష్కరించామని, మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 505 గ్రీవెన్సులు రాగా 413 పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.వెలిగొండ ప్రాజెక్టు చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం1996లో నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును మళ్లీ ఈ రోజు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వెలిగొండతో పాటు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ గాలికి వదిలేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల తాగు, సాగునీటి కష్టాలను తీరుస్తున్నామని చెప్పారు.ఈ నెల 2న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలో భాగంగా పోలవరం ఎడమ కాలువ నీళ్లు పాయకరావుపేట మీదుగా ఉత్తరాంధ్రలోకి ప్రవేశిస్తున్నాయని, క్లిష్టమైన పనులను సైతం చిత్తశుద్ధితో పూర్తి చేయడం ఒక్క చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమైందన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ల పునరుద్ధరణఎన్టీఆర్ గారు బీసీలకు 20% రిజర్వేషన్లు ప్రారంభిస్తే, చంద్రబాబు గారు దానిని 34%కి పెంచారని, కానీ గత ప్రభుత్వం కుట్రపూరితంగా 24%కి తగ్గించి 16,800 మంది బీసీల అవకాశాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% సీట్లు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు.మచిలీపట్నంలో రూ. 250 కోట్లతో మౌలిక సదుపాయాలుమచిలీపట్నంలో రోడ్ల నిర్మాణానికి 'హామ్' పథకం ద్వారా రూ.74 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.75 కోట్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరై పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎస్టీపీల నిర్మాణానికి మరో రూ.75 కోట్లు చొప్పున మొత్తంగా రూ.250 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. తాళ్లపాలెం, బందరుకోట-పోలాటితిప్ప ప్రాంతాల్లో బ్రిడ్జిల నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. బందరులో పారిశ్రామిక విప్లవంబందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.5,000 ఎకరాలలో మెగా ఇండస్ట్రియల్ పార్కు, షిప్ బిల్డింగ్ సంస్థ, 300 ఎకరాల్లో ఫుడ్ పార్కు ఏర్పాటు కాబోతున్నాయి.విశాఖపట్నం - చెన్నై - హైదరాబాద్ డేటా సెంటర్ కేబుల్ కనెక్టివిటీ మచిలీపట్నం మీదుగా వెళ్లనుంది. బందరులో క్రిటికల్ మినరల్ పార్కు ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. లిథియం నిక్షేపాలకు సంబంధించి వేల్యూ యాడెడ్ పరిశ్రమలను బందరులో నెలకొల్పేలా ప్రణాళికలు సిద్ధం చేశాం.



## ఉజ్వల భవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**వాంబే కాలనీలో 500 మందికి పైగా ఉచిత వైద్య సేవలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



ఉజ్వల భవిత ఫౌండేషన్ మరియు అను ఒమేగా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో వాంబే కాలనీ, డిస్నీల్యాండ్ ఎదురుగా ఉన్న రెండో లైన్ నిత్య సువార్త ప్రార్థనా మందిర ఆవరణలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ ఘనంగా జరిగింది. పరిసర ప్రాంతాల నుండి సుమారు 500 మందికి పైగా ప్రజలు హాజరై ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు పొంది, తమ ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోండా రవితేజ హాజరయ్యారు. అతిథు లుగా కంచి ధన శేఖర్, నాగరాజు, బెవర నారాయణ తదితరులు పాల్గొన్నారు.శిబిరంలో అను ఒమేగా హాస్పిటల్ నిపుణులు నరాలు, కీళ్లు, ఎముకలు, మెదడు మరియు గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన వారికి ఈసీజీ (ECG), ఏకో (ECHO) పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.దీనితో పాటు, వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు, ఆశాజ్యోతి దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఉచిత పంటి పరీక్షలు నిర్వహించి బాధితు లకు తగిన ఉచిత సలహాలు, వైద్యం అందించారు.పాల్గొన్న దైవజనులు:ఈ వైద్య శిబిరంలో దైవజ నులు పాస్టర్ పల్లిశెట్టి మోహన్, పాస్టర్ జె. ప్రశాంత్ కుమార్, పాస్టర్ రవికుమార్, పాస్టర్ శామ్యూల్, పాస్టర్ గాంధీ ప్రసాద్, పాస్టర్ రత్నబాబు, పాస్టర్ చిన్నా, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ ఇస్సాకు, పాస్టర్ ఐజాక్ పాస్టర్ మహేష్ ఇశ్రాయిల్, పాస్టర్ జీవసాగర్, పాస్టర్ విజయ రత్నం, పాస్టర్ రాజేష్‌లతో పాటు పలువురు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉజ్వల భవిత ఫౌండేషన్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని పలువురు కొనియాడారు.

## దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల చెప్పులపైనా పన్ను వేయడమే కూటమి ప్రభుత్వ భక్తి విధానమా?

**కామరాజ్ హరీష్**



**భక్తుల జేబులు ఖాళీ చేయడమే దుర్గగుడి పాలకమండలి, ఈఓల లక్ష్యమా?**

**భక్తులపై అదనపు భారాన్ని వెంటనే ఉపసంహరించుకుని, చెప్పుల స్టాండ్‌ను ఉచితంగా నిర్వహించాలి**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేస్తూ కూటమి ప్రభుత్వం భక్తుల నెత్తిన అదనపు భారాన్ని మోపడాన్ని వైఎస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ సోమవారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఇంద్రకీలాద్రికి వచ్చే కోట్లాది మంది భక్తులకు కనీస ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యతను గాలికి వదిలేసి,దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెప్పుల స్టాండ్ నిర్వహణ పేరిట జతకు రూ.5 వసూలు చేయడానికి సిద్ధపడటం దుర్మార్గం అని అన్నారు.కాంట్రాక్టర్ల కాలపరిమితి ముగియడంతో దేవస్థానమే నేరుగా నిర్వహించే సాకుతో భక్తుల నుంచి విపరీతంగా పిండుకోవాలని దుర్గగుడి ఈఓ,పాలకమండలి చైర్మన్ చూడటం శోచనీయం అని అన్నారు.ఇప్పటివరకు కాంట్రాక్టర్ల ద్వారా రూ. 70 లక్షలకు పైగా ఆదాయం పొందుతూ,భక్తులకు అందాల్సిన ఉచిత సేవలను నిలిపివేసి ప్రతీ చిన్న సౌకర్యానికి బాదుడే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.దుర్గగుడి పాలక మండలి,ఈఓ వెంటనే స్పందించి భక్తుల నుంచి జతకు రూ.5 వసూలు చేసే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.5 రూపాయలకు పెంచే నిర్ణయం వెనక ఓ పెద్ద కుట్రకోణం దాగి ఉందన్నారు.చెప్పుల స్టాండ్‌ను దేవస్థానమే భక్తులకు పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తోందన్నారు.లేనిపక్షంలో భక్తుల ప్రయోజనాల కోసం దేవాదాయ శాఖ వైఖరిపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిచ్చారు.

## విస్మృత రాజకీయ యోధుడు అప్పికట్ల జోసఫ్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

విస్మృత రాజకీయ యోధుడు అప్పికట్ల జోసఫ్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గుంటూరులో సోమవారం జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, మొదటి పార్లమెంటేరియన్, శాసన మండలి సభ్యులు స్వర్గీయ అప్పికట్ల జోసఫ్ 30వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అంటరానితనం, అవిద్య ఉన్న రోజుల్లో విద్యతో ఉపాధ్యాయునిగా ఎదిగిన జోసెఫ్ మహాత్మా గాంధీ పిలుపు మేరకు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. దేశంలో మొదటి పార్లమెంటేరియనుగా సేవామూర్తిగా, విలువలు కలిగిన నాయకునిగా పేరు పొందారన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జోసెఫ్ జీవితం ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా జోసెఫ్ చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ పీవీ రమేష్, దక్షిణ మధ్య రైల్వే పూర్వ ప్రధమ వాణిజ్య అధికారి ఏ.భరత్ భూషణ్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మాదిగ ఎడ్యుకేషనల్ ఏపీ పటేల్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక–మీకోసం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే శ్రీధర్ రెడ్డి, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ పి నీలకంఠేశ్వరరెడ్డి, మెప్మా పీడీ సాయి బాబు, అవనిగడ్డ డివిజన్ డీఎస్పీ ఆర్. అభిషేక్ తో కలిసి ప్రజల విజ్ఞప్తులను స్వీకరించారు.వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన విజ్ఞప్తులను పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలలో కొన్ని: గన్నవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన తిరువీధి తబిత అనే దివ్యాంగ మహిళ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తాను పుట్టుకతోనే అంగవైకల్యంతో ఉండటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తనకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారని తెలిపారు. తన భర్త అనారోగ్యంతో కూలి పనులు చేయలేకపోతున్నందున కుటుంబ పోషణ కష్టంగా మారిందని పేర్కొన్నారు. తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గన్నవరం రైతు బజారులో కూరగాయలు విక్రయించేందుకు ఒక షాపును మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డా.జే అరుణ, డిఆర్డిఎ పిడి హరిహరనాథ్, డీఎస్ఓ శివరాం ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఐ విమల, వ్యవసాయ శాఖ జేడి జ్యోతి రమణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డా. పి ఎల్ దయాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మచిలీపట్నంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ పిలుపు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మచిలీపట్నం నియోజకవర్గంలో అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు, నాయకులతో బండి రామకృష్ణ ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. వేడుకల నిర్వహణ రూపురేఖలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.జన్మదిన వేడుకల రెండు రోజుల పాటు వేడుకలు: పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే, అనగా సెప్టెంబర్ 1, 2 తేదీలలో మచిలీపట్నంలో వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు.విరివిగా సేవా కార్యక్రమాలు: సంబరాల్లో భాగంగా సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ పేదలకు అన్నదాన కార్యక్రమాలు, ఆసుపత్రుల్లోని రోగులకు పండ్ల పంపిణీ చేపట్టనున్నారు.జనసైనికుల భాగస్వామ్యం: ఈ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ ఉత్సాహంగా పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని బండి రామకృష్ణ కోరారు.సమాజ హితమే ధ్యేయంగా సాగే ఈ వేడుకల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారుల సత్తా

**- 13 స్వర్ణం, 12 రజత పతకాలు కైవసం**

**- పతక విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**- మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఎన్‌టీఆర్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. క్రీడల్లో ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ వేదికలు, శిక్షణ, ప్రోత్సాహకాలు, వనరులను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు.2026, ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన అమరావతి స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో ఎన్‌టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలోని క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సాధించారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, యోగా విభాగాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని.. రాష్ట్రస్థాయి పోటీల్లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, కోచ్‌లు భాస్కర్ (బ్యాడ్మింటన్), నవీన్ కుమార్ (ఆర్చరీ), స్వామి (వెయిట్ లిఫ్టింగ్), ఇషాక్, చిరంజీవి (బాక్సింగ్), సంతోష్ (బాస్కెట్‌బాల్), ఆంజనేయులు, శిరీష (యోగా), క్రీడాకారులు పాల్గొన్నారు.



## పెట్టుబడులకు అనువైన గమ్యం.. ఎన్‌టీఆర్ జిల్లా

**- ఇన్వెస్టర్స్ డెస్క్ ప్రతిపాదనలపై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు సమష్టి కృషి**

**- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ఎన్‌టీఆర్ జిల్లా పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానమని.. పారిశ్రామికవేత్తలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నామని, జిల్లా ల్యాండ్ బ్యాంకుపైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు, భూముల లభ్యత తదితరాలపై చర్చించారు. 2026, మే 26 నుంచి ఆగస్టు 29వ తేదీ వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా శాఖల వారీ పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 258 దరఖాస్తులు రాగా.. వీటిలో ఇప్పటికే 226 దరఖాస్తులు ఆమోదం పొందా యని పరిశ్రమల శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించగా మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015-20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020-23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023-27), ఈడీపీ (2024-29) పథకాల కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే పెట్టుబడి రాయితీ, వడ్డీ, విద్యుత్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలలో భాగంగా 22 క్లెయిమ్‌లకు రూ. 3.24 కోట్లు మేర ప్రతిపాదనలను తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు అవసరమైన భూముల లభ్యతపై వేగంగా సమాచారం అందించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా




భూముల కేటా యింపు ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి చొరవచూపుతున్నట్లు తెలిపారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు నవంబర్‌లో విశాఖపట్నంలో జరగనున్న నేపథ్యంలో విజయవాడలో అక్టోబర్‌లో రీజనల్ పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతుందని.. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ర్యాంప్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు:ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పోటీతత్వాన్ని పెంచేందుకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 2న విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్ భారీ ఎత్తున జరగనుందని.. ఇందులో ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, వి.మురళీకృష్ణ (ఫాప్సియా), కనకదుర్గ (అలెప్), ఆర్‌డీవోలు తదితరులు పాల్గొన్నారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,opposite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# రావులపాలెంలో 1008 మంది చిన్నారులతో వేమన శతక సహస్ర గళార్చన

- వేమన నీతిని ఆచరిస్తేనే సమాజానికి ఉపయోగపడే పౌరులం: ఎమ్మెల్యే బండారు.
- మాతృభాష ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

వేమన చెప్పిన నీతిని జీవితంలో ఆచరిస్తేనే తెలుగువారిగా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగగలమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మాతృ భాష ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రగతి భారతమ్ ట్రస్ట్, పెరవలి మాతృభాషా పరిరక్షణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో రావులపాలెం చిన్నం సుబ్బిరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన "వేమన శతకం శతక పద్య సహస్ర గళార్చన" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1008 మంది చిన్నారులతో 108 వేమన పద్యాలను సామూహికంగా పఠింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భాజపా నాయకుడు తమలంపూడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో వేమన శతకాన్ని కంఠస్థం చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. నేటి విద్యార్థుల్లో నైతిక విలువలు, వినయం, సత్ప్రవర్తన పెంపొందించడంతో పాటు తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. విద్యార్థులతో కలిసి వేమన పద్యాలను పఠించిన ఎమ్మెల్యే, ప్రతి పద్యంలోని భావాన్ని అర్థం చేసుకుని ఆచరిస్తేనే జీవితంలో సత్ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. అనంతరం విద్యార్థులతో "అన్ని భాషల కన్నా అమ్మ భాష మిన్న" అంటూ నినాదాలు చేయించి మాతృభాషపై అవగాహన కల్పించారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

# కేరళైట్స్ స్కూల్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఘనంగా ఓనం వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కేరళైట్స్ స్కూల్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్లో ఓనం వేడుకలను ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మాంటిస్సోరి హైస్కూల్ కరస్పాండెంట్ వి.వి. అనీష్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కేరళ సంప్రదాయ దుస్తులు ధరించి, పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓనం పండుగ చరిత్ర, విశిష్టత, సాంస్కృతిక ప్రాధాన్యత గురించి కొవ్వూరు హోలీ ఏంజెల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ ఆంటోనీ వివరించారు. కేరళలో అత్యంత ముఖ్యమైన పండుగగా ఓనం ప్రసిద్ధి చెందిందని, సాధారణంగా చింగం మాసంలో పది రోజుల పాటు వివిధ సంప్రదాయ కార్యక్రమాలతో జరుపుకుంటారని తెలిపారు. పంటలు సమృద్ధిగా పండిన సందర్భంగా రైతులు, ప్రజలు ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే పండుగగా కూడా ఓనంకు ప్రత్యేక స్థానం ఉందని వివరించారు.పురాణ కథనం ప్రకారం ప్రజలను ఎంతో ప్రేమగా, సమానత్వంతో పాలించిన మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థం ఓనం జరుపుకుంటారని తెలిపారు. మహాబలి పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా జీవించారని విశ్వసిస్తారని చెప్పారు. ప్రతి సంవత్సరం మహాబలి తన ప్రజలను పలకరించేందుకు వస్తాడనే నమ్మకంతో ఓనం వేడుకలను ఎంతో ఆనందంగా నిర్వహిస్తారని వివరించారు.ఓనం వేడుకల్లో పూకళంకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, వివిధ రకాల పూలతో ఇంటి ముందు అందమైన పూల అలంకరణ చేయడం ఐక్యత, సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఓనసద్య పేరుతో సంప్రదాయ వంటకాలతో భోజనం చేయడం, సంప్రదాయ ఆటలు, నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఓనం వేడుకల్లో ముఖ్యమైన భాగాలని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు కేరళ సంప్రదాయ నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. చిన్నారులకు ఓనం పండుగ ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి పట్ల గౌరవం, సమానత్వం, సోదరభావం, ఐక్యత వంటి విలువలను పరిచయం చేశారు. వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన విద్యార్థులు కలిసి ఓనం వేడుకల్లో పాల్గొనడం ద్వారా "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. విద్యార్థుల్లో ఇతర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళైట్స్ స్కూల్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు మరియు జాన్సన్ చలిస్సరీ, పాలీ మురళి వివిధ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# టిడిపి నేతలు వైసీపీలో చేరుతున్నారనడం బూటకం: ముత్యాల బాబ్జి

**ఆత్రేయపురంలో టిడిపి నుంచి ఎవరూ పార్టీ మారడం లేదని స్పష్టం.**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలంలో తెలుగుదేశం పార్టీ నేతలు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల క్రితం టిడిపి తరఫున స్థానిక పదవులు నిర్వహించిన ఒకరిద్దరు వ్యక్తులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకోవడాన్ని టిడిపి నుంచి భారీ చేరికలుగా ప్రచారం చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రస్తుతం టిడిపిలో గ్రామ, మండల, నియోజకవర్గ లేదా జిల్లా స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు, నామినేటెడ్ పదవులు పొందిన వారు ఎవరూ పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చాలా కాలంగా పార్టీకి దూరంగా ఉన్న కొందరిని చేరదీసుకుని భారీ చేరికలుగా చిత్రీకరించడం వైఎస్సార్‌సీపీ నాయకులకు అందులోను కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి ఎక్కువ అలవాటుగా మారిందని ఆరోపించారు. శాసనసభ, స్థానిక ఎన్నికల ముందు ఇలాంటి ప్రచారాలు చేయడం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తరచూ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలమూరు, పేరవరం ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నాయకులు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని బాబ్జి అన్నారు. టిడిపి నుంచి భారీ చేరికల పేరుతో సొంత పార్టీ నాయకత్వాన్ని, కేడర్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆత్రేయపురం మండలం కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని బాబ్జి తెలిపారు. వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, వసంతవాడ తాగునీటి పథకం, లొల్ల లాకుల ఆధునీకరణ, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల ఆధునీకరణ, టూరిజం అభివృద్ధి, పేరవరం పిరమిడ్ నిర్మాణం వంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. సంక్రాంతి పడవల పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా ఆకర్షణగా మారాయని పేర్కొన్నారు. రాజకీయ జిమ్మిక్కులతో ప్రజలను మోసగించే పరిస్థితులు ఇక లేవని, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆ విషయాన్ని గ్రహించాలని ముత్యాల బాబ్జి అన్నారు.

# ప్రతి పాఠశాలలో మెనూ బోర్డులు ప్రదర్శించాలి

- కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది.
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన బిజెపి శ్రేణులు.
- క్వాంటిటీ బోర్డు ఆహారం వండే చోట ఏర్పాటు చేయాలి.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కాజులూరు బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ నేతృత్వంలో కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు మండలంలో అభివృద్ధి పనులు పరిశీలనలో భాగంగా కాజులూరు మండలం చేదువాడ గ్రామం ఎంపీపీ స్కూల్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బిజెపి శ్రేణులు పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలోనూ మెనూ బోర్డు తప్పకుండా ప్రదర్శించాలని, అలాగే క్వాంటిటీ బోర్డు కూడా ఆహారం వండే చోట ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ అధికారులను కోరారు. చేదువాడ పాఠశాలలో పిల్లల క్రమశిక్షణ, ఆహార పదార్థాలు వడ్డించడం, తయారు చేయటం వంటివి అన్ని చాలా బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు, మెనూ బోర్డు తప్పకుండా ఉండాలని దీనిపై ఉన్నతాధికారులు సమీక్షించి ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని వచ్చే నెలలో రాష్ట్రఫుడ్ కమిటీ డైరెక్టర్ సందర్శన కూడా ఉంటుందని తెలియజేశారు. కంప్లైంట్స్ రాకుండా పిల్లలకి సరిగ్గా ఆహారం అందేలా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తప్పకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కంప్లైంట్స్ వస్తే ఎవరిని విడిచి పెట్టబోమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ తలాటం అమ్మాజీ బండారు సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ సి స్థాయి క్రీడా పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కాకినాడ పి.ఆర్. కళాశాలలో ఎన్.ఆర్.సి. స్థాయి క్రీడలు ,క్రీడా పోటీలు నిర్వహించిన పోటీల్లో రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరిచారు. లాంగ్ జంప్‌లో పి.చంద్రకళ ప్రథమ స్థానం. షాట్‌పుట్‌లో జి.లక్ష్మి ప్రథమ స్థానం. బాలురులో జీ. రాజేష్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం.సుమంత్ - షాట్‌పుట్‌లో తృతీయ స్థానం.జీ. రాజు - 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాల్లఛ కళాశాల విద్యార్థులు వివిధ ఈవెంట్లలో పతకాలు సాధించి, కళాశాలకు మంచి పేరుతో పాటు గుర్తింపు తీసుకువచ్చి నట్లు కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కళాశాల పి.డి. పి నూకరాజు మని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చిట్టిబాబు , అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది ఈసందర్భంగా అభినందిం చారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడా పోటీల లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జాహ్నవి మృతిపై విచారణ కమిటీ...: ఐటిడిఏ పిఓ శుభం నొక్వల్



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని జగ్గవరం పంచాయతీ పరిధిలో గల కొత్తుల గుట్ట గ్రామంలోని (ఏపీటీడబ్ల్యూఆర్) గురుకుల ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం కళాశాల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని తెల్లం జాహ్నవి మృతి ఘటనపై సమగ్ర విచారణకు కమిటీని ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 29న రాత్రి హాస్టల్ లో వాంతులు కావడంతో తొలుత కొత్తల గుట్ట సి హెచ్ సీలో చికిత్స అందించి, అనంతరం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుండి ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, విద్యార్థినికి అందించిన వైద్యం, పాఠశాల–హాస్టల్ సిబ్బంది స్పందన, ఆస్పత్రులకు తరలించిన విధానం తదితర అంశాలపై కమిటీ విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ లో ఐటీడీఏ ఏపీఓ (టీడబ్ల్యూ) కన్వీనర్‌గా, డీడీ (టీడబ్ల్యూ), డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్‌లు సభ్యులుగా కమిటీని నియమించి ఉన్నారు. పాఠశాల, హాస్టల్ అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఇతర సంబంధిత వ్యక్తులను విచారించి, రికార్డులు - వాంగ్మూలా లను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని ఆదేశించామన్నారు. ఏడు రోజుల్లో సమగ్ర నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించినట్లు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పేర్కొన్నారు.

## కృష్ణబాబు విగ్రహావిష్కరణకు తాడిపూడి టీడీపీ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కొవ్వూరు మాజీ శాసన సభ్యులు, దివంగత నేత పెండ్యాల వెంకట కృష్ణారావు అలియాస్ కృష్ణబాబు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాడిపూడి సొసైటీ చైర్మన్ నామా కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజా సేవలో కృష్ణబాబు అందించిన సేవలను, రైతులు మరియు పేద ప్రజల పట్ల ఆయన చూపిన అభిమానాన్ని టీడీపీ శ్రేణులు స్మరించుకున్నారు. కృష్ణబాబు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ప్రజా నాయకుడిగా కొవ్వూరు నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నామా కొండబాబు పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాడిపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కృష్ణబాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమెట్టలో సిమెంట్ రోడ్డు నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న పైడిమెట్ట గ్రామంలోని వాటర్ ట్యాంక్ వీధికి ఎట్టకేలకు సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు రహదారి సౌకర్యం లేక ఇళ్ల నుంచి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కొప్పాక జవహర్ విజయానంద కుమార్ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించిన అధికారులు పంచాయతీకి అందిన నిధుల నుంచి కొంత మొత్తాన్ని కేటాయించి సిమెంట్ రోడ్డు నిర్మించి రాకపోకలకు మార్గం కల్పించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంపై అక్కడ నివసిస్తున్న కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమ సమస్యను పరిష్కరించిన ప్రక్కిలంక పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు కొప్పాక జవహర్ విజయానంద్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా దర్బార్లో వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ప్రజల కష్టాలు, సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపటానికి వేదికగా ప్రజా దర్బార్‌ఉపయోగపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. సోమవారం రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 39 అర్జీలు అందాయి. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజలు సమర్పించారు. ప్రతి అర్జీని మంత్రి సుభాష్ స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి వద్దకే ప్రభుత్వం చేరువ కావాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రజల కష్టాలు, అవసరాలను తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ వేదికగా నిలుస్తోందని, ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన న్యాయవాదులకు సర్టిఫికెట్లు ప్రదానం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

మీడియేషన్ నందు శిక్షణ పొందిన న్యాయవాదులు సన్నపు బాలసుబ్రమణ్య కుమారస్వామి, బి. శ్రీనివాసరావు లకు రామచంద్రాపురం 13వ అదనపు జిల్లా , సెషన్స్ కోర్టు జడ్జ్ బి. హెచ్. వి. లక్ష్మీ కుమారి సోమవారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జడ్జి లక్ష్మీకుమారి మాట్లాడుతూ కేసుల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వం మేలని తద్వారా కక్షిదారులకు సమయము,సొమ్ము కలిసి వస్తుందని ఈ విధానంలో ఎవరు ఓడిపోయినట్టు కాకుండా ఇద్దరు గెలిచినట్టే భావించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదనరావు, ఉపాధ్యక్షుడు బి. తారకేశ్వరరావు కోశాధికారి, సాదే నారాయణ రావు, మాజీ అధ్యక్షులు మాగాపు అమ్మి రాజు, దొమ్మలపాటి సత్యనారాయణ జుత్తుగ నాగేశ్వరరావు, పిల్లా పృద్వి రామయ్య, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో స్పీడందుకున్న ఇంటింటా జనసేన ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రానున్న మున్సిపల్ పోరు నేపథ్యంలో రామచంద్రపురం పట్టణంలో జనసేన శ్రేణుల ప్రచారం స్పీడ్‌గా కొనసాగుతుంది. జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన సేన శ్రేణులు ప్రచారం ముమ్మరంచేశారు. ఈ మేరకు సోమవారం రామచంద్రపురం పట్టణం లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు సోమవారం 17వ వార్డులో మద్య కొంపలు నందు జనసైనికులు , వీర మహిళలు స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కూటమి తరపున ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ , ఆయా చోట్ల ప్రజాసమస్యలపై పరిష్కార మార్గాలు తెలియ జేస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు కన్వర్జెన్స్ శాఖల ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీఓ రమాదేవి తెలిపారు.సామాజిక తనిఖీ ప్రక్రియలో భాగంగా సోషల్ ఆడిట్ కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను సెప్టెంబర్ 2, 2026న ఉదయం 11 గంటలకు తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాత్రికేయులు తప్పక హాజరు కావాలని అధికారులు సూచించారు.ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, వాటి అమలు తీరు, ప్రజలకు అందిన ప్రయోజనాలు తదితర అంశాలపై సామాజిక తనిఖీ ప్రక్రియలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## తిరుపతి, విశాఖ జంతు ప్రదర్శనశాలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

- ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో నిర్వహణ
- పరిశుభ్రమైన జూ పరిసరాలు - ఆరోగ్యవంతమైన వన్యప్రాణులు లక్ష్యం
- జూలలో జంతువుల దత్తతకు ముందుకు రావాలని పవన్ కళ్యాణ్ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి-తిరుపతి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల, విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం జూ అధికారులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూ ప్రాంగణాలను మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడం, జంతువులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం, సందర్శకులకు మెరుగైన అనుభూతిని అందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కావాలని ఉప ముఖ్యమంత్రివర్యులు సూచనలు చేశారు.కార్యక్రమంలో భాగంగా జంతువుల ఆవాస ప్రాంతాలు, సందర్శకుల మార్గాలు, ఉద్యానవనాలు, నీటి వనరులు, విశ్రాంతి ప్రాంతాలు, ఆహార పంపిణీ కేంద్రాలు, వ్యర్థాల సేకరణ ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. జూ పరిసరాల్లో వ్యర్థాల వర్గీకరణ, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, పచ్చదనం సంరక్షణ, పారిశుధ్య ప్రమాణాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. జంతు ప్రదర్శనశాలలు కేవలం వినోద కేంద్రాలు మాత్రమే కాకుండా, వన్యప్రాణుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ అవగాహనకు కేంద్ర బిందువులుగా నిలవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. క్రమం తప్పకుండా జూల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.విశాఖ జూలో అధునాతన ఇంక్యూబేషన్ పద్ధతిలో ఇటీవల 128 కొత్త జీవాలకు జన్మనిచ్చిన నేపథ్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ చర్యలకు మద్దతుగా విశాఖతోపాటు తిరుపతి జూల్లో జంతువులను దత్తత తీసుకునేందుకు కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణుల సంరక్షణను ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలని కోరారు.

## ఆక్వా కాలుష్య నియంత్రణపై పీసీబీ ప్రత్యేక దృష్టి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆక్వా ప్రాసెసింగ్ కేంద్రాల్లో నమూనాల సేకరణ

### జల కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే దిశగా చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా ప్రాసెసింగ్ కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అక్కడి నీటి విడుదల వ్యవస్థల నుంచి నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించారు. సేకరించిన నమూనాలను శాస్త్రీయంగా పరీక్షించి, కాలుష్య స్థాయిని అంచనా వేస్తారు. పరీక్షల ఫలితాల ఆధారంగా కాలుష్యానికి కారణమవుతున్న అంశాలను గుర్తించి, సంబంధిత యాజమాన్యాలకు నివారణ చర్యలపై సూచనలు చేయనున్నారు. సోమవారం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, నెల్లూరు జిల్లాల పరిధిలోని ఆక్వా కేంద్రాల నుంచి నమూనాలు సేకరించారు. మంగళవారం కృష్ణా, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలోని ఆక్వా కేంద్రాల్లో నమూనాలు తీసుకోనున్నారు. పీసీబీ అధికారులు ఆక్వా ప్రాసెసింగ్ కేంద్రాలలో వ్యర్థాల నిర్వహణ విధానాలను కూడా పరిశీలించారు. నీటిలో నైట్రోజన్, ఫాస్ఫరస్, కరిగిన ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (దీూణ), కెమికల్ ఆక్సిజన్ డిమాండ్(జూణ), ఘన వ్యర్థాల స్థాయిలు తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించనున్నారు. ఆక్వా కాలుష్యం కారణంగా భూగర్భ జలాలతోపాటు నదులు, వాగులు, వంకలు వంటి సహజ నీటి వనరులు కలుషితమవుతున్న క్రమంలో, కాలుష్య కారకాలను కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయా కేంద్రాల యాజమాన్యాలకు అవగాహన కల్పించనున్నారు. పర్యావరణ పరిరక్షణతోపాటు రాష్ట్రానికి ఆదాయ వనరుల్లో ఒకటిగా ఉన్న ఆక్వా రంగంలో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా ఉప ముఖ్యమంత్రివర్యులు అడుగులు వేస్తున్నారు.

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం

## జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి : ఎంపీ అంబికా





ప్రజాభూమి ప్రతినిధి-అనంతపురం


జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం. సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు... జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ , డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలన్నారు.ఈ విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్య సాధన కోసం సంబందిత బ్యాంకు కంట్రోలర్లు సంబందిత అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఔత్సహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహకాన్ని అందిస్తూ ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల రైతు ప్రయోజక పథకాలను అర్హులయిన లబ్ధిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, హౌసింగ్ తదితర ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని బ్యాంకర్లను కోరారు. సెట్టూరు మండలం, సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతం, అప్పిలేపల్లి తదితర బ్యాంకింగ్ అవసరాలు ఉన్న ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలను ప్రారంభించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా యువత మరియు కొత్త పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చర్చించారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు టర్మ్ లోన్లను, ముఖ్యంగా ఉద్యాన పంటలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రుణాలను విస్తృతంగా అందించాలని ఎంపీ మరియు జీజ గారు బ్యాంకర్లకు సూచించారు. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు."ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త " అనే లక్ష్యంతో, వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం అనురాధ, ఎస్బిఐ ఆర్ ఎం శశిధర్, యు బి ఐ ఆర్ఎం వంశీకృష్ణ, ఆర్.బి.ఐ మేనేజర్ రామకృష్ణ, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డేటా అనలటిక్స్‌తో మరింత సమర్ధంగా పౌర సేవలు

- ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై విస్తృత ప్రచారం
- ప్రజల భాగస్వామ్యంతోనే సానుకూల ఫలితాలు
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

ప్రజలు వ్యక్తం చేసే అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు మరింత మెరుగుపరచాలని, మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం సమీక్ష నిర్వహించారు. వెలిగొండ, అల్లూరి విమానాశ్రయ ప్రారంభోత్సవం లాంటి కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం పెద్దఎత్తున వచ్చిందని... దీనిని ఇతర అంశాలకూ వర్తింప చేయాలని సీఎం సూచించారు. ప్రత్యేకించి మహిళలపై నేరాలు, గంజాయి నియంత్రణ సహా వివిధ అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తాను 20 సార్లు పాల్గొన్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పరిశుభ్రత అంశాలపై ప్రజల్లో మరింత లోతైన అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో శానిటేషన్ నిర్వహించే విషయంలో ఎలాంటి రాజీ లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. సంక్షేమ హాస్టళ్లలో మెరుగ్గా శానిటేషన్ నిర్వహించాలని నిర్దేశించారు. ప్రతీ నెలా మొదటి ఆదివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల్ని ఆహ్వానించి హాస్టళ్లలో పరిస్థితులు, ఆహారం, తాగునీరు తదితర అంశాలపై వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్నా క్యాంటీన్ల ద్వారా దాతలు అన్నార్తులకు సాయం అందించే అంశాన్ని కూడా గుర్తించాలని పేర్కొన్నారు. జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని లోటు పాట్లను సవరించుకోవాలని సీఎం నిర్దేశించారు.



బాధ్యులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు ఇవ్వాలని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యి కృష్ణా నది జలాలు రావటంతో ప్రజల్లో ఎంతో ఆనందం వ్యక్తమైందని.. ప్రతీ కార్యక్రమంలోనూ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తే సానుకూల ఫలితాలు వస్తాయన్నారు.

**ఆన్ లైన్ సేవలు మరింత విస్తృతం**

అన్ని ప్రభుత్వ శాఖలూ ఆన్ లైన్ లో సేవలు అందించాలని సమీకృత సేవల విధానం ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సహా వివిధ విభాగాలు అన్ని ధృవపత్రాలనూ ఆన్ లైన్ లో జారీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అవేర్ ద్వారా రాష్ట్రంలో సాగు స్థితిపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి రైతులకు సూచనలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రకృతి సేద్యం పెంచేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని స్పష్టం చేశారు. ఉద్యాన పంటలు కాపాడుకోడానికి ప్రస్తుతం ఉన్న నీటి వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. భూమిని నిరుపయోగంగా ఉంచకుండా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. 5.70 లక్షల ఎకరాల్లో ప్రతీ ఎకరాను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరు అయ్యారు.

# కృష్ణమ్మ ప్రవేశించే... కరవు నేల పరవశించే..

- మార్కాపురం జిల్లా అంతటా వెలి'కొండంత' సంబరం
- నల్లమల సాగర్‌కు నీటి విడుదలను వీక్షించేందుకు పోటెత్తిన ప్రజానీకం
- మగవారితో పోటీగా మహిళలు సైతం పెద్ద ఎత్తున రాక
- కార్యక్రమం ముగిసినా కాల్వకట్ట పైనే రైతులు, మహిళలు
- కృష్ణా నీళ్లను నెత్తిన చల్లుకుని, బాటిళ్లతో పట్టుకెళ్లిన జనం

ప్రజాభూమి ప్రతినిధి-యర్రగొండపాలెం

ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడింది... దశాబ్దాలుగా కలగా మిగిలిన కృష్ణా జలాలు నల్లమల సాగర్‌ను తాకిన క్షణం చరిత్రలో నిలిచిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ఫీడర్ కెనాల్ గేట్లు ఎత్తి నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేసిన ఆ తరుణం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించింది. ఒకవైపు పరవళ్లు తొక్కుతూ పరుగులు తీసిన కృష్ణమ్మ.. మరోవైపు ఆ దృశ్యాన్ని చూసి భావోద్వేగానికి గురైన రైతాంగం. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ అపూర్వ దృశ్యం ఆవిష్కృతమైంది.

**హద్దుల్లేని ఆనందం... అవధుల్లేని భావోద్వేగం**

గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయగానే అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నీటి ప్రవాహాన్ని చూసేందుకు తరలి వచ్చిన రైతులు, ప్రజలు కృష్ణమ్మను చూస్తూ ఆనందంతో ఈలలు వేశారు. కేరింతలు కొడుతూ తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. కొందరు తమ సెల్‌ఫోన్లలో ఆ అపురూప దృశ్యాలను చిత్రీకరించగా.. మరికొందరు నీటి ప్రవాహాన్ని కళ్లప్పగించి చూస్తూ భావోద్వేగానికి గురయ్యారు. వెలిగొండ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసిన తమకు ఇది సాధారణ నీటి విడుదల కాదని... తమ జీవితాల్లో ఒక మలుపు అని పేర్కొన్నారు. కరువు కష్టాలను చూసిన కళ్లే ఇప్పుడు కృష్ణా జలాల పరవళ్లను చూశాయి. తమ ప్రాంతానికి నీరు వస్తుందా? అనే ఎన్నో ఏళ్ల సందేహానికి తెరపడటంతో రైతుల కళ్లలో ఆనందబాష్పాలు కనిపించాయి. అంతేకాదు



కృష్ణా నీళ్లను నెత్తిన చల్లుకుని, పుణ్య జలాలుగా భావించిన ఆ ప్రాంత ప్రజలు వాటిని బాలిళ్లలో నింపుకుని వెళ్లారు.

**ఏళ్లుగా ఎదురు చూపు... కళ్ల ముందే ప్రవాహమై!**

వెలిగొండ ప్రాజెక్టు కోసం సాగిన ఎదురు చూపులు, ఆశలు అన్నీ ఇన్నీ కావు. కాల్వగుండా నీరు విడుదల కాగానే ఈ రోజు కోసం... ఇన్నాళ్లు ఎదురు చూశాం అనే భావన ప్రతి ఒక్కరిలోనూ అక్కడ కనిపించింది. కృష్ణా జలాలు నల్లమల సాగర్‌లోకి పరుగులు తీస్తుండగా ఆ పరిసరాలు జన సందోహంతో కళకళలాడా యి. ఈలలు, కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య జల ప్రవాహాన్ని ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. రైతాంగానికి కొత్త ఆశలు చిగురించేలా కనిపించిన ఈ దృశ్యం... మార్కపురం జిల్లా ప్రజల మదిలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. సాధారణంగా ఒక సభ ముగియగానే వచ్చిన జనం ఇంటి బాట పడతారు. కానీ వెలిగొండ సభకు వచ్చిన జనం మాత్రం అక్కడి నుంచి అయిష్టతగా వెనక్కి తిరిగారు. నీళ్లను చూస్తూ కొందరు మురిసిపోతూ ఉండిపోయారు.

# వెలిగొండ ఘనత వైఎస్సార్, జగన్‌లదే

- వెలిగొండలో 85 శాతం పనులు చేసింది తండ్రీకొడుకులే
- 37 కిలోమీటర్ల టన్నెల్స్‌లో 30.5 కి.మీ. వైఎస్సార్, జగన్ హయాంలోనే పూర్తి
- నల్లమల సాగర్ రిజర్వాయర్‌లో 97 శాతం పనులు వారిద్దరి హయాంలోనే
- శంకుస్థాపనలు చేయడం తప్ప చంద్రబాబు చేసింది శూన్యం
- మెడికల్ కాలేజీని నిలిపేసి మార్కాపురంకి అన్యాయం చేశాడు
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి-నెల్లూరు

వెలిగొండ ప్రాజెక్టు తానే ప్రారంభించి, తానే పూర్తి చేసినట్టుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ పీఏసీ మెంబర్, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1996లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, ఆ తర్వాత ఎనిమిదేళ్ల తన పాలనలో కనీసం జేసీబీతో ఒక్క తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని విమర్శించారు. ఇతరులు కట్టిన ఎయిర్పోర్టులు, డేటా సెంటర్లకు పేర్లు మార్చి తానే తెచ్చానని ప్రచారం చేసుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని మండిపడ్డారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం కింద చేపట్టిన 37.5 కిలోమీటర్ల మేర రెండు మేజర్ టన్నెల్స్ పనుల్లో.. దాదాపు 30.5 కిలోమీటర్ల పనులను (80 శాతం) తండ్రీకొడుకులు వైఎస్సార్, జగన్ లు పూర్తి చేశారని అనిల్ గణాంకాలతో వివరించారు. 2004 నుంచి 2014 మధ్య వైఎస్సార్ హయాంలో 20 కిలోమీటర్ల టన్నెల్ పనులు జరిగితే, 2014-19 మధ్య చంద్రబాబు కేవలం 6.6 కిలోమీటర్లు మాత్రమే చేశారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రెండేళ్ల కరోనా కష్టకాలం, కృష్ణా నదిలో విపరీతమైన వరదలు ఉన్నప్పటికీ.. రికార్డు స్థాయిలో 10.5 కిలోమీటర్ల పనులు పూర్తి చేసి 2024 జనవరిలో జగన్ చేతుల మీదుగా జాతికి అంకితం చేసినట్లు గుర్తుచేశారు. చంద్రబాబు పాలనలో రోజుకు 2.4 మీటర్ల పనే జరిగితే, జగన్ పాలనలో సగటున రోజుకు 4.5 మీటర్ల వేగంతో పనులు జరిగాయన్నారు. 2014-19 మధ్య ఈ ప్రాజెక్టు కోసం నిధులు ఖర్చు చేశానని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఆయన చేసిందల్లా అంచనాలు పెంచి దోచుకోవడమేనని విమర్శించారు. టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషిన్)ల పేరుతో వందల కోట్లు ఎక్సెస్ ఇచ్చారని సాక్షాత్తూ కాగ్ రిపోర్టే కుండబద్దలు కొట్టిందని గుర్తుచేశారు. ఇందులో రూ.700 కోట్లకు పైగా అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని అనిల్ దుయ్యబట్టారు.

55 టీఎంసీల కెపాసిటీ ఉన్న నల్లమల సాగర్ మేజర్ రిజర్వాయర్ పనుల్లో 82 శాతం వైఎస్సార్, 15 శాతం జగన్ పూర్తి చేస్తే, చంద్రబాబు చేసింది కేవలం 3 శాతం మాత్రమేనని అనిల్ స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి గారు 120 కోట్లతో ఫీడర్ కెనాల్ డిజైన్ చేస్తే, దాన్ని చంద్రబాబు రూ. 500 కోట్లకు అంచనాలు పెంచుకుని దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. వెలిగొండ రెండు ప్రధాన హెడ్ రెగ్యులేటర్లు, 30 కిలోమీటర్ల మేజర్ కెనాల్స్ పనులన్నీ మా ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని స్పష్టం చేశారు. జగన్ గారికి ఎక్కడ మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే మార్కాపురంలో మెడికల్ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను ఈ కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగున పడేసిందని ఆయన విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఎన్ని అబద్ధాలు చెప్పినా, సోషల్ మీడియాలో ఎంత ప్రచారం చేసినా వాస్తవాలు మారవని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏ సమయంలో ఏ పని జరిగిందో ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉందని, ప్రజలు కూడా అన్నింటినీ గమనిస్తున్నారని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచడమే తమ ఉద్దేశమన్నారు. నెల్లూరు స్థానిక రాజకీయాలపై స్పందిస్తూ.. అధికారం కోసం మాగుంట శ్రీనివాసులు రెడ్డి లాంటి వారు సైతం కులం పేరుతో విమర్శలు చేస్తూ దిగజారడం బాధాకరమన్నారు. తమ ఐదేళ్ల పాలనలో శ్రీశైలంలో పుష్కలంగా నీళ్లు ఉండటం వల్ల పట్టిసీమ వాడాల్సిన అవసరం రాలేదని, అయితే ఇప్పుడు రాబోయే రెండు నెలల్లో నెల్లూరు జిల్లాకు మొదటి పంటకు నీళ్లు వస్తాయో లేదోనని రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోందని అన్నారు.